TEL:T/TG/2024/0814

# మన వెలుగు

ప్రతి వార్త ప్రజల వైపు    తెలుగు దినపత్రిక

MANA VELUGU TELUGU DAILY

విలేఖరులు కావలెను...

మన వెలుగు తెలుగు దినపత్రికకు
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు
మరియు నియోజకవర్గ,మండలవారిగా విలేఖరులు కావలెను,
తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలు
రాయగలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును..
మరిన్ని వివరాలకు సంప్రదించండి...

నెట్ వర్క్ ఇంచార్జి సెల్ : 9533397954

పబ్లిషర్ : హైదరాబాద్   సంపుటి :01   సంచిక : 178   గురువారం 20-02-2025   పేజీలు : 06   వేల : 05/-

# నెల రోజుల్లో సీతారామ ప్రాజెక్ట్ అనుమతి

- మెడిగడ్డ పై త్వరలోనే ఎన్.డి.ఎస్ నివేదిక
- నివేదిక అనంతరం తదుపరి చర్యలపై సిఫారసు
- తెలంగాణా రాష్ట్ర ప్రాజెక్ట్ ల నిర్మాణాలకు క్లియరెన్స్ ఇవ్వండి
- అంతర్ రాష్ట్ర నీటి వివాదాల పరిష్కారానిక కేంద్రం చొరవ చూపాలి
- పరిశీలనలో తెలంగాణ
- ప్రాజెక్ట్ ల నిర్మాణాలకు 0% వడ్డీతో 50 ఏళ్ల వ్యవధితో కేంద్రం రుణాలు
- రాజస్థాన్ రాష్ట్రం ఉదయ్ పూర్ లో రెండో రోజు కొనసాగిన జాతీయ నీటిపారుదల శాఖా మంత్రుల సదస్సు
- కేంద్ర జలవనరుల శాఖామంత్రి సి.ఆర్.పాటిల్ తో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి భేటి
- మంత్రి ఉత్తమ్ డిమాండ్స్ కు కేంద్ర మంత్రి సానుకూల స్పందన



**హైదరాబాద్ (మన వెలుగు) ఫిబ్రవరి 19 :** సీతారామ ప్రాజెక్టు కు నెల రోజుల్లో అనుమతులు క్లియర్ కానున్నట్లు రాష్ట్ర నీటిపారుదల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు.రాజస్థాన్ లో మంగళవారం, బుధవారం జరుగుతున్న జాతీయ నీటిపారుదల శాఖా మంత్రుల సదస్సులో ఆయన పాల్గొన్నారు.రెండో రోజు సదస్సులో పాల్గొన్న అనంతరం ఆయన కేంద్ర జలవనరుల శాఖామంత్రి సి.ఆర్.పాటిల్ ,ఆ శాఖా కార్యదర్శి దేబాశ్రీ ముఖర్జీ తో భేటి అయ్యారు.ఈ సందర్భంగా రాష్ట్ర నీటిపారుదల శాఖా ఎదుర్కొంటున్న అంతర్ రాష్ట్ర వివాదాలను సత్వరమే పరిష్కరించాలని ఆయన కోరారు.తెలంగాణా రాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్మించ తలపెట్టిన ప్రాజెక్ట్ లన్నింటికీ క్లియరెన్స్ ఇవ్వాలని ఆయన కోరారు. అంతే గాకుండా రాష్ట్ర ప్రభుత్వం నిర్మించ తలపెట్టిన ప్రాజెక్ట్ లకు 0%వడ్డీతో 50 సంవత్సరాల వేసులు బాటుతో రుణాలు అందించే అంశాన్ని కేంద్రం పరిశీలనలో ఉందని ఆయన తెలిపారు. అంతే గాకుండా మెడిగడ్డ పై ఎన్.డి.ఎస్.ఏ నివేదికను నెలాఖరులోగా అందించి తదుపరి చర్యలకు సిఫారసు చేసేందుకు కేంద్రం సన్నద్ధమౌతుందన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శ్రీశైలం జలాశయం బ్యాక్‌వాటర్ మరియు నాగార్జునసాగర్ ప్రాజెక్టు కుడి కాలువ నుంచి రబీ సీజన్‌లో అధిక నీటిని అక్రమంగా వాడుకుంటుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. నాగార్జునసాగర్ ఆయకట్టు ప్రాంతాలకు చెందిన పూర్వ నల్గొండ, ఖమ్మం జిల్లాల్లో రబీ పంటను కాపాడేందుకు తక్షణమే కేంద్ర ప్రభుత్వ జోక్యం అవసరమని ఆయన పేర్కొన్నారు. దీనికి ప్రతిస్పందనగా, కేంద్ర మంత్రి పాటిల్, నీటి పంపిణీ సమానంగా ఉండేలా, అనధికారిక నీటి వాడకాన్ని నిరోధించే చర్యలు తక్షణమే తీసుకుంటామని హామీ ఇచ్చారు. భవిష్యత్తులో వివాదాలను నివారించడానికి, పారదర్శకతను మెరుగుపరచడానికి శ్రీశైలం మరియు నాగార్జునసాగర్ ఆనకట్టల్లో, అలాగే కృష్ణానదిపై మొత్తం 35 ప్రాంతాల్లో టెలిమెట్రీ వ్యవస్థలను అమలు చేయాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కోరారు. ఈ వ్యవస్థలు నీటి వినియోగాన్ని రియల్-టైమ్‌లో గమనించేందుకు, కేటాయించిన వాటాను పాటించేలా చేయడంలో ఉపయోగపడతాయన్నారు. దీనిపై కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందిస్తూ, నీటి మానిటరింగ్ మెరుగుపర్చే వ్యవస్థల ప్రాముఖ్యతను అంగీకరించారు. అనుమతులు త్వరగా మంజూరు చేయడం, నిధులు అందుబాటులో ఉండేలా చేయడం అవసరమని పేర్కొంటూ.. పాలమూరు-రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ (పిఆర్ఎల్ఐఎస్), సీతారామ సాగర్ ప్రాజెక్ట్, సమ్మక్క సాగర్ ప్రాజెక్ట్‌లకు నిధులు మంజూరు చేయాలని ఆయన కేంద్రాన్ని కోరారు. పిఆర్ఎల్ఐఎస్‌ను జాతీయ ప్రాజెక్టుగా గుర్తించి పూర్తి నిధులు మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.దీనిపై స్పందించిన కార్యదర్శి ముఖర్జీ, తెలంగాణలోని సాగునీటి ప్రాజెక్టులకు కేంద్రం నుండి సున్నా శాతం వడ్డీతో 50 ఏళ్ల రుణ విరామంతో నిధుల అవకాశాలను పరిశీలిస్తామని తెలిపారు. సీతారామ సాగర్ ప్రాజెక్ట్‌కు కావాల్సిన అనుమతులను ఒక నెలలోగా మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. మూసీ నది పునరుద్ధరణకు కేంద్ర సహాయం కోరిన మంత్రి ఉత్తమ్...మూసీ నది శుద్ధి, పునరుద్ధరణ, అలాగే గోదావరి-మూసీ లింక్ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం సహాయం చేయాలని మంత్రి ఉత్తమ్ కోరారు. ఈ ప్రాజెక్టుల ప్రాముఖ్యతను గుర్తించిన కేంద్ర మంత్రి, తెలంగాణ ప్రభుత్వ ప్రతిపాదనలను పరిశీలిస్తామని హామీ ఇచ్చారు. మెదిగడ్డ ప్రాజెక్ట్‌పై నెలాఖరులోపు ఎన్‌డిఎస్‌ఏ నివేదిక... కేంద్ర జల శక్తి మంత్రిత్వ శాఖ కింద నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (ఎన్‌డిఎస్‌ఏ) నిర్వహిస్తున్న మెదిగడ్డ ప్రాజెక్ట్ పతనంపై విచారణ ఒక సంవత్సరంగా కొనసాగుతుందని, తక్షణమే నివేదికను విడుదల చేసి, తదుపరి చర్యల కోసం సిఫార్సులు అందించాలని మంత్రి ఉత్తమ్ డిమాండ్ చేశారు. దీనిపై స్పందించిన కేంద్ర మంత్రి పాటిల్, నివేదికను నెలాఖరులోగా అందిస్తామని హామీ ఇచ్చారు. ఎన్‌ఎస్‌పీ, శ్రీశైలం ఆనకట్టల మరమ్మతులకు డిఆర్‌ఐపీ నిధుల వినియోగం... కేంద్రం సూచించిన విధంగా, వరల్డ్ బ్యాంక్ సహకారంతో అందిస్తున్న డ్యామ్ రిహాబిలిటేషన్ అండ్ ఇంప్రూవ్‌మెంట్ ప్రాజెక్ట్ (డిఆర్‌ఐపీ) నిధులను నాగార్జునసాగర్, శ్రీశైలం ఆనకట్టల మరమ్మతులకు, అలాగే తెలంగాణలోని ఇతర సాగునీటి ప్రాజెక్టుల నదీ పరిరక్షణ, మట్టినిక్షేపాల తొలగింపుకు వినియోగించాలని సూచించారు. కృష్ణా జలాల వివాద పరిష్కారానికి కేంద్ర జోక్యం అవసరం...తెలంగాణకు తగిన నీటి వాటా హక్కును సాధించేందుకు కృష్ణా జల వివాదాల ట్రిబ్యునల్-2 (కెడబ్ల్యూడీటీ-2) విచారణను వేగవంతం చేయాలని, ఇందులో కేంద్రం జోక్యం చేసుకోవాలని ఉత్తమ్ కుమార్ రెడ్డి కోరారు. ఈ హామీలతో, తెలంగాణ ప్రభుత్వం తన నీటి హక్కుల కోసం పోరాడుతున్న అంశానికి ఈ సమావేశం సంపూర్ణ మద్దతు పలికిందని ఆయన చెప్పారు. సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణాలు వేగవంతంగా జరగడానికి రెండు రోజుల పాటు రాజస్థాన్ రాష్ట్రంలోని ఉదయ్ పూర్ లో జరిగిన రెండు రోజుల జాతీయ స్థాయి నీటిపారుదల శాఖామంత్రుల సదస్సు ఎంతగానో దోహదపడుతుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు



# కేసీఆర్ పగటికలలు కంటున్నారు

- ఆయనో సీజనల్ పొలిటీషియన్
- 14 నెలల నుంచి అజ్ఞాతంలో ఉన్న వ్యక్తికి
- అభివృద్ధి ఎలా కనబడుతుంది?
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**హైదరాబాద్ :** ఉట్టికి ఎగరలేనమ్మ స్వర్గానికి ఎగిరిందన్నట్లు ఫాంహౌస్ దాటని దొరవారు అధికారంపై పగటికలలు కంటున్నారని రెవెన్యూ , హౌసింగ్ ,సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఎద్దేవా చేశారు. అధికారం కోల్పోగానే తనకు పదేళ్లు అధికారం కట్టబెట్టిన ప్రజలను మరిచి అజ్ఞాతంలోకి వెళ్లిన కేసీఆర్ కు. 14 నెలలుగా కాంగ్రెస్ పాలనలో జరుగుతున్న అభివృద్ధి ఏ విధంగా కనబడుతుంది. కేసీఆర్ ఒక సీజనల్ పొలిటీషియన్ , ఎన్నికలప్పుడు మాత్రమే ఆయనకు ప్రజలు గుర్తుకొస్తారు. 14 నెలల నుంచి ఫాంహౌస్ దాటని ఆయన స్థానిక ఎన్నికలు వస్తున్నాయని ప్రజల్లోకి వచ్చే ప్రయత్నం చేస్తున్నారని బుధవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో వ్యాఖ్యానించారు. మేడిగడ్డ కుంగినప్పుడు గాని, రాష్ట్రంలో భారీ వర్షాలు, వరదలు వచ్చినప్పుడు గాని ఆయనకు ప్రజలు గుర్తుకురాలేదు. శాసనసభలో కీలకమైన తీర్మానాలు, కులగణన, ఎస్సీవర్గీకరణ, భూభారతి బిల్లు, తెలంగాణ ఏర్పాటులో కీలక భూమిక పోషించిన మన్మోహన్ సింగ్ గారి సంతాప తీర్మానానికి కూడా కేసీఆర్ హాజరుకాలేదు. తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణకు సైతం గైర్హాజరయ్యారు. తెలంగాణ ప్రజలు కష్టపడి కేసీఆర్‌ను ప్రతిపక్షంలో కూర్చోబెడితే, ఆయన ఏనాడు ప్రజాతీర్పును గౌరవించలేదు. అసెంబ్లీ వైపు కన్నెత్తి చూడలేదు. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షనేత అసెంబ్లీకి హాజరై ప్రజా సమస్యలను ప్రస్తావించాలి. కానీ కేసీఆర్ గారు తాను ప్రజలు జవాబుదారీగా లేనట్లుగా ప్రవర్తిస్తున్నారు. ఆయన అసెంబ్లీకి వస్తే ఆయన పదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని ఏవిధంగా తిరోగమనదిశలోకి తీసుకెళ్లారు, పదేళ్లలో ఆయన చేసిన నిర్వాకాలను తప్పులను ఒక్కొక్కటిగా సరిచేసుకుంటూ 14నెలల్లో తాము సాధించిన అభివృద్ధిని సవివరంగా కేసీఆర్ గారి ముందుంచుతాం. కాంగ్రెస్ భవిష్యత్ గురించి కాకుండా ముందుగా కేసీఆర్ గారు తన భవిష్యత్తు, తన పార్టీ భవిష్యత్తు గురించి ఆలోచిస్తే బాగుంటుంది. కేసీఆర్ భవిష్యత్తుపై గత పార్లమెంటు ఎన్నికల్లో ప్రజలు స్పష్టమైన తీర్పు ఇచ్చారు. పార్లమెంటు తీర్పే భవిష్యత్తులో ఉంటుంది. విపరీతమైన అప్పులు చేసి నెత్తినమీద మిత్తిల భారం పెట్టిపోయారు . పదేళ్లలో కేసీఆర్ చేసిన అప్పులకు తెలంగాణ సమాజం ఆయనను ఎన్నటికీ క్షమించదు. నువ్వు వద్దు, నీ పాలన వద్దూ మహాప్రభో అని తెలంగాణ ప్రజలు వదిలించుకున్నా ఇంకా వదిలేది లేదన్నట్లుగా కేసీఆర్ వ్యవహారం ఉందని పొంగులేటి విమర్శించారు.

# ముఖ్యమంత్రి చంద్రబాబుకు

# మిర్చి రైతుల గోడు పట్టదా



**అమరావతి ఫిబ్రవరి 19 :** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇన్నాళ్లూ మిర్చి రైతుల సమస్యలపై సమీక్ష కూడా చేయలేదని వైసిపి అధినేత జగన్ మోహన్ రెడ్డి మండిపడ్డారు. కనీసం మిర్చి రైతుల సమస్యలు కూడా తెలుసుకోలేదని విమర్శలు గుప్పించారు. గుంటూరు మిర్చి రైతులతో వైఎస్ జగన్ మాట్లాడి వాళ్ల కష్టాలను ప్రత్యక్షంగా అడిగి తెలుసుకున్నారు. తమ గోడు మిర్చి రైతులు చెప్పుకున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఎటువంటి మద్దతు.. రైతులకు అందించలేదని ధ్వజమెత్తారు.మిర్చి రైతుల అవస్థలు బాబుకు కనిపించడం లేదానని ప్రశ్నించారు. మిర్చి క్వింటాల్ కు కనీసం రూ. 11 వేలు కూడా రావడం లేదని, పంటను అమ్ముకోలేని దుస్థితిలో రైతులున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 20 క్వింటాళ్ల దిగుబడికి 10- 15 క్వింటాళ్లు కూడా రాలేదని చెప్పారు. తమ హయాంలో క్వింటాల్ రూ. 20 వేలు పలికిన మిర్చి ఇప్పుడు రూ.11 వేలు కూడా రావడం లేదని, దీంతో పాటు పంట దిగుబడి కూడా పడిపోయిందని ఆగ్రహించారు. మరోవైపు మద్ధతు ధర లేక మిర్చి రైతుల కష్టాలు పడుతున్నారని దుయ్యబట్టారు.

MANA VELUGU TELUGU DAILY



# వైట్ హౌస్ క్రూరత్వ వీడియోపై ఎలెన్ మస్క్ కామెంట్



**వాషింగ్టన్:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారతీయులను అక్రమ వలసదారులుగా ముద్రవేసి తిరిగి పంపిన దారుణానికి సంబంధించిన వీడియోని వైట్ హౌస్ మంగళవారం విడుదల చేసింది. విమానం ఎక్కే ముందు వలసదారులకు సంకెళ్లు వేయడాన్ని వీడియోలో చూడవచ్చు. 41 సెకన్ల వీడియోను ఎక్స్ సిఈఓ ఎలెన్ మస్క్ తన ఖాతాలో షేర్ చేస్తూ.. 'హహా వావ్' అనే వ్యాఖ్య చేశారు. చేతులు, కాళ్ళు కట్టి వలసదారులను బందీలుగా ఉన్నట్లుగా, కఠినంగా తనిఖీ చేస్తున్నట్లు వీడియోలో ఉంది. మానవ హక్కులను పూర్తిగా ఉల్లంఘించే షాకింగ్ దృశ్యాలు బయటకు వచ్చాయి. ట్రంప్ వలసదారులను బహిష్కరించే విధానానికి వ్యతిరేకంగా అనేకచోట్ల నిరసనల జరుగుతున్న నేపథ్యంలో ఈ వీడియోను విడుదల చేశారు. అదే సమయంలో ట్రంప్ ప్రభుత్వం 300 మందికి పైగా వలసదారులను పనామాలోకి అక్రమంగా తరలించింది. బహిష్కరించబడిన వారిలో ఎక్కువ మంది ఆఫ్ఘనిస్తాన్, ఇరాన్, చైనా వంటి దేశాల నుండి వచ్చారు. వారి మొబైల్ ఫోన్లు, పాస్‌పోర్ట్‌లు జప్తు చేయబడ్డాయి. వారిని పనామాలో నిర్బంధంలో ఉంచారు. నివేదికల ప్రకారం, పనామాను స్వాధీనం చేసుకునేందుకు ట్రంప్ ఒత్తిడి వ్యూహంలో భాగంగా వలసదారులను పనామాలోకి అక్రమంగా తరలించారు. భారతదేశంతో సహా ఆసియా దేశాల నుండి వలస వచ్చిన వారిని అమెరికా బహిష్కరిస్తున్నందున, తాత్కాలిక ఆశ్రయాన్ని సిద్ధం చేయడానికి సిద్ధంగా ఉన్నామని కోస్టారికా మంగళవారం అధికారికంగా ప్రకటించింది. మొదటి దశలో 200 మంది ప్రయాణికులతో కూడిన విమానం బుధవారం దేశంలోని జువాన్ శాంటామారియా అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకుంటుంది.

# యూనస్ ఓ ఉగ్రవాది: హసీనా



నా మాతృభూమికి తిరిగి వస్తాను.. కార్యకర్తల మరణానికి ప్రతీకారం తీర్చుకుంటాను' అని బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా ప్రతిజ్ఞ చేశారు. దేవుడు తనను ప్రాణాలతో ఉంచింది అందుకేనని ఆమె తెలిపారు. బంగ్లాదేశ్ ప్ర జలను ప్రస్తుతం ఉగ్రవాద ప్రభుత్వం పాలిస్తోందని, మహ్మద్ యూనస్ ఒక ఉగ్రవాది అని హసీనా సంచలన వ్యాఖ్యలు చేశారు. బంగ్లాదేశ్‌లో అవామీ లీగ్ పార్టీ కార్యకర్తల ఏర్పాటు చేసిన ఒక బహిరంగ కార్యక్రమంలో హసీనా జూమ్ కాల్ ద్వా రా హాజరయ్యారు. హసీనా ఈ సందర్భం గా తన పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి మా ట్లాడుతూ, తాను త్వరలోనే తిరిగి వస్తానని చెప్పారు. పార్టీ కార్యకర్తలు, నాయకులు అంత వరకు ఓపిక పట్టాలని ఆమె కో రారు. నిరుడు జూలై, ఆగస్టు నెలల్లో విద్యార్థులు చేసిన ఆందోళనల్లో పలువురు పోలీసులు, అవామీ లీగ్ కార్యకర్తలు, విద్యావంతులు, కళాకారులు హత్యకు గురయ్యారని హసీనా గుర్తు చేశారు. అయినప్పటికీ ఆ హత్యలకు కారకులపై యూనస్ చర్య తీసుకోలేదని ఆమె ఆరోపించారు. విచారణ కమిటీలను రద్దు చేసి యూనస్ ప్రభుత్వం దేశాన్ని నాశనం చేస్తోందని ఆమె మండిపడ్డారు. ప్రభుత్వ కార్యాలయాలపైన, అధికారులపైన దాడులు చేయడం యూనస్ అసమర్థతకు నిదర్శనమని హసీనా విమర్శించారు. మధ్యంతర ప్రభుత్వం ఏర్పడి నెలలు గడుస్తున్నా అల్లర్లు ఆగలేదని ఆమె విమర్శించారు. దేశంలో శాంతి భద్రతలు నానాటికీ క్షీణిస్తున్నాయనిఆమె ఆరోపించారు.

## ఆదాయపన్ను బిల్లులో ఎన్నికల బాండ్ల నిబంధనలా ..?

**న్యూఢిల్లీ :** నూతన ఆదాయపన్ను బిల్లులో ఎన్నికల బాండ్ల నిబంధనలను చేర్చడంపై నిపుణులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల బాండ్ల పథకం రాజ్యాంగ విరుద్ధమంటూ గత సంవత్సరం సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చినా.. దానిని మరో రూపంలో తీసుకురావాలన్నది ప్రభుత్వ ఉద్దేశమని నిపుణులు విమర్శిస్తున్నారు. నూతన ఆదాయపన్ను బిల్లులోని 8వ షెడ్యూలులో ఎన్నికల బాండ్ల ప్రస్తావన ఉంది. 'రాజకీయ పార్టీలు, ఎలక్టొరల్ ట్రస్టుల మొత్తం ఆదాయంలో ఎన్నికల బాండ్ల ద్వారా వచ్చిన ఆదాయాన్ని చేర్చకూడదు' అని అందులో పేర్కొన్నారు. ప్రస్తుతం అమలులో ఉన్న 1961 సంవత్సరపు ఆదాయపన్ను చట్టం ప్రకారం ఎన్నికల బాండ్ల ద్వారా కంపెనీలు, వ్యక్తుల నుండి వచ్చిన విరాళాల నుండి రాజకీయ పార్టీలకు మినహాయింపు ఉంది. 64 సంవత్సరాల నాటి ఐటీ చట్టం స్థానంలో కేంద్ర ప్రభుత్వం నూతన ఆదాయపన్ను బిల్లును తీసుకొచ్చింది. చట్టానికి 4000కు పైగా సవరణలు చేసినందున అది సంక్లిష్టంగా మారిందని, అందుకే దానిని సరళీకరించి 622 పేజీల బిల్లును తీసుకొచ్చామని ప్రభుత్వం చెబుతోంది. ప్రభుత్వ చర్యలు చట్టాలకు అనుగుణంగా ఉండేలా చూసేందుకు వాటిని సమీక్షించడం, పర్యవేక్షించడం సాధారణంగా జరిగే పనే. అందుకోసం కొత్త బిల్లులో ఎన్నికల బాండ్ల నిబంధనను చేర్చి ఉండవచ్చునని లేదా భవిష్యత్తులో ఆ పథకాన్ని సవరించి మరో దారిలో తీసుకొచ్చేందుకు ఉద్దేశపూర్వకంగా చేసిన ప్రయత్నం కూడా కావచ్చునని ఏఎంఆర్‌జీ అండ్ అసోసియేట్స్ సీనియర్ భాగస్వామి రజత్ మోహన్ చెప్పారు. ఎన్నికల బాండ్ల పథకాన్ని సుప్రీంకోర్టు కొట్టివేసిన సమయంలో కొన్ని అంశాలను లేవనెత్తిందని, వాటిని వ్యవస్థీకృత చర్చలు, నిపుణులతో సంప్రదింపుల ద్వారా పరిష్కరించవచ్చునని ఆయన సూచించారు. అయితే సవరించిన రాజకీయ విరాళాల వ్యవస్థను ప్రవేశపెట్టడానికి ప్రభుత్వం తనకున్న శాసనాధికారాన్ని అట్టే పెట్టుకున్నదని అన్నారు. కొత్త బిల్లులో ఎన్నికల బాండ్ల ప్రస్తావన తేవడం వ్యూహాత్మక నిర్ణయం కావచ్చునని, దీని ద్వారా భవిష్యత్తులో ఎన్నికల నిధులకు సంబంధించిన సంస్కరణలకు అవకాశం కలుగుతుందని చెప్పారు.

# గంగమ్మ ఒడిలో.. బ్యాక్టీరియా అలజడి

**న్యూఢిల్లీ :** ప్రయాగ్‌రాజ్ లోని గంగా, యమునా న దీ జలాల్లో మహా కుంభమేళా సందర్భంగా కొన్ని కో ట్ల మంది స్నానాలు ఆచరించడంతో మానవ, జంతు మల విసర్జనాల సంబంధమైన కోలీఫామ్ బ్యాక్టీరి యా విపరీతంగా వ్యాపించిచడం ఆందోళన కలిగిస్తోంది. ఈమేరకు జాతీయ హరిత ట్రిబ్యునల్‌కు కేం ద్ర కాలుష్య నియంత్రణ మండలి నివేదిక సమర్పించింది. గంగా యమునా జలాల్లో అత్యధికంగా కోలీఫామ్ బ్యాక్టీరియా విస్తరించడంతో స్నానాలకు కావలసిన ప్రమాణాలు లేవని వెల్లడించింది. ఫిబ్రవరి 3న సమర్పించిన ఈ నివేదికలో ప్రయాగ్‌రాజ్ లోని సం గం వద్ద వివిధ పాయింట్ల వద్ద , ముఖ్యంగా షా హిస్నాన్ వద్ద కోలీ బ్యాక్టీరియా అత్యధికంగా ఉం దని పేర్కొంది. నీటి నాణ్యత గురించి వివరిస్తూ ఒక 100 మిల్లీ లీటర్ల నీటిలో 2500 కోలీఫామ్ బ్యాక్టీరియాలున్నా ఆ నీరు స్నానానికి యోగ్యమైనదేనని, అంత కు మించి ఉంటే చర్మసంబంధ వ్యాధులు వస్తాయని నివేదిక వెల్లడించింది. అయితే ఫిబ్రవరి 4న సిపిసిబి నమోదు చేసిన వివరాల ప్రకారం గంగానదిలో శాస్త్రి బ్రిడ్జి ముందు 100 మిల్లీ లీటర్ల నీటిలో 11,000 వరకు కోలీఫామ్ బ్యాక్టీరియాలు వరకు ఉండగా, సంగం వద్ద 7900 కోలీఫామ్ బ్యాక్టీరియాలు కనిపించాయన నివేదిక వివరించింది. సంగం ప్రదేశానికి 2 కిమీ ముందుగా గంగా నదిపై శాస్త్రి బ్రిడ్జి ఉంది. సంగం వద్ద గంగానదితో కలిసే ముందు యమునా నదిలో పాత నైని బ్రిడ్జి వద్ద 100 మిల్లీ లీటర్ల నీటిలో 4900 కోలీఫామ్ బ్యాక్టీరియాలు బయటపడ్డాయి. షాహిస్నాన్ ఆచరించే రోజుల్లో ఒకటైన బసంత్ పంచమి నాడు ఈ డేటాను సేకరించారు. ఫిబ్రవరి 3న బసంత్ పంచమి వచ్చింది. కోలీఫామ్ బ్యాక్టీరియా వల్ల అస్వస్థత కలగకపోయినప్పటికీ, మలం నుంచి పుట్టుకొచ్చే బ్యాక్టీరియా, వైరస్‌లు, లేదా ఏకకణ సూక్ష్మజీవులు (ప్రోటోజోవా) తదితర హానికరమైన క్రిములు కారణంగా కలరా, టైఫాయిడ్, అతిసారం, హెపటిటిస్, జియార్డైయాసిస్, గినియా క్రిములు, సిస్టోసొమియాసిస్ వంటి భయంకర వ్యాధులు వ్యాపిస్తాయని ప్రపంచ ఆరోగ్య సంస్థ చెబుతోంది.

# తీవ్రమైన న్యుమోనియాతో పోప్ ఫ్రాన్సిస్



**వాటికన్:** పోప్ ఫ్రాన్సిస్ ఆరోగ్య పరిస్థితి క్లిష్టంగా ఉంది. రెండు ఊపిరితిత్తులలో తీవ్రమైన న్యుమోనియాతో బాధపడుతున్న ఆయనకు యాంటీబయాటిక్ చికిత్స కొనసాగుతోందని వైద్యులు తెలిపారు. ఊపిరితిత్తుల ఇన్ఫెక్షన్ కారణంగా పోప్ 14వ తేదీన రోమ్‌లోని ఆసుపత్రిలో చేరారు. శనివారం జ్వరం తగ్గిందని, ఆయన తినడం ప్రారంభించారని వాటికన్ ప్రకటించింది. కానీ మంగళవారం రాత్రి విడుదల చేసిన ఒక వార్తా ప్రకటనలో ఆయన ఆరోగ్య పరిస్థితి క్లిష్టంగా ఉందని నివేదించబడింది. పోప్ ఫ్రాన్సిస్ విశ్రాంతి తీసుకోవాలని వైద్యులు సూచించారు. ఆదివారం ప్రార్థనకు ఆయన నాయకత్వం వహించలేదు. ఈ నెల 6వ తేదీన పోప్‌కు బ్రోన్కైటిస్ ఉన్నట్లు నిర్ధారణ అయింది. ఆయన ఆరోగ్య పరిస్థితి మెరుగుపడే వరకు ఆయన ఆసుపత్రిలోనే ఉంటారని సమాచారం. తదుపరి నోటీసు వచ్చేవరకు పోప్ రాబోయే అన్ని కార్యక్రమాలను రద్దు చేసినట్లు వాటికన్ ప్రకటించింది.

# బీచ్‌లో చిక్కుకున్న 150కి పైగా తిమింగలాలు



**టాస్మానియా:** ఆస్ట్రేలియా ద్వీప రాష్ట్రమైన టాస్మానియాలోని మారుమూల బీచ్‌లో 150కి పైగా సముద్రపు డాల్ఫిన్ జాతి చెందిన ఫాల్స్ కిల్లర్ తిమింగలాలు చిక్కుకుపోయాయని అధికారులు బుధవారం తెలిపారు. టాస్మానియా వాయువ్య తీరంలోని ఆర్థర్ నది సమీపంలో సముద్ర నిపుణులలతో పాటు పశువైద్యులు కూడా సంఘటనా స్థలంలో ఉన్నారని సహజ వనరులు మరియు పర్యావరణ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. తీరానికి చేరిన 157 తిమింగలాలలో 136 ఇప్పటికీ బతికే ఉన్నట్లు ఆ ప్రకటనలో తెలిపారు. బీచ్ అందుబాటులో లేకపోవడం, సముద్ర పరిస్థితులు, మారుమూల ప్రాంతానికి ప్రత్యేక పరికరాలను తీసుకురావడంలో సవాళ్లు ఎదుర్కోవడం వలన ప్రతిస్పందనను క్లిష్టతరం చేస్తున్నాయని వారు పేర్కొన్నారు. తిమింగలాలను రక్షించడానికి అధికారులు ఇంకా ప్రజల సహాయం కోరలేదని ఆ విభాగం తెలిపింది. ఆర్థర్ నది స్థానిక నివాసి జోసెలిన్ ఫ్లింట్ తన కుమారుడు అర్ధరాత్రి సమయంలో షార్క్ కోసం చేపలు పడుతుండగా చిక్కుకున్న తిమింగలాలను కనుగొన్నట్లు చెప్పారు. తాను ఉదయం చీకటి సమయంలో సంఘటనా స్థలానికి వెళ్లి తెల్లవారుజామున తిరిగి వచ్చానని, తిమింగలాలను సముద్రంలో పంపలేనంత పెద్దవిగా ఉన్నాయని ఆమె చెప్పింది. ఇది విచారకరమని ఆమె పేర్కొంది. 2022లో, మాక్వేరీ హార్బర్ వద్ద పశ్చిమ తీరంలో 230 పైలట్ తిమింగలాలు దక్షిణాన చిక్కుకున్నాయి. 2020లో అదే ఓడరేవులో ఆస్ట్రేలియన్ చరిత్రలో అత్యధికంగా 470 లాంగ్-ఫిన్డ్ పైలట్ తిమింగలాలు సామూహం ఒడ్డుకు చేరుకుంది. ఈ రెండు సందర్భాలలోనూ చాలా వరకు బీచ్‌కి చేరుకున్న తిమింగలాలు చనిపోయాయి.బీచ్‌కి రావడానికి కారణాలు అస్పష్టంగా ఉన్నాయి. పెద్ద శబ్దాలు, అనారోగ్యం, వృద్ధాప్యం, గాయం, మరియు తీవ్రమైన వాతావరణం వల్ల కలిగే దిక్కుతోచని స్థితి దీనికి కారణాలు కావచ్చు.

# మరో భాషా యుద్ధమే ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్



**తమిళనాడు:** "ఫాసిస్ట్ బిజెపి ప్రభుత్వం" తమిళుల మనోభావాలను వినడానికి నిరాకరిస్తే తమిళనాడు మరో "భాషా యుద్ధం" ప్రారంభించడానికి వెనుకాడదని డిఎంకె యువజన విభాగం నాయకుడు, ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ మంగళవారం అన్నారు. "1938 నాటి హిందీ వ్యతిరేక ఆందోళనలో ఇద్దరు తమిళులు తమ ప్రాణాలను త్యాగం చేశారు. 1965లో వందలాది మంది యువకులు తమ ప్రాణాలను అర్పించారు. ఇప్పుడు, మనం 2025లో ఉన్నాము. హిందీని మనపై రుద్దితే, తమిళం మరియు మన హక్కులను కాపాడుకోవడానికి వంద మంది కాదు, వేలాది మంది యువత తమ ప్రాణాలను త్యాగం చేయడానికి సిద్ధంగా ఉన్నారు" అని ఉదయనిధి స్టాలిన్ అన్నారు. బిజెపి ప్రభుత్వం రాష్ట్రానికి నిధులు కేటాయించడానికి నిరాకరించడాన్ని వ్యతిరేకిస్తూ డిఎంకె నేతృత్వంలోని ఇండియా బ్లాక్ పార్టీలు నిరసన తెలిపారు. ఉదయనిధి మాట్లాడుతూ.. గత 100 సంవత్సరాలలో తమిళనాడులో ప్రధాన నిరసనలు రెండు కారణాల వల్ల జరిగాయని ఉదయనిధి అన్నారు. ఒకటి విద్య కోసం, మరొకటి హిందీ విధించడం కోసమని తెలిపారు. 'మోదీ వెనక్కి వెళ్లండి' నిరసనలు 'మోదీ బయటకు వెళ్లండి' నిరసనలుగా మారుతాయని ధ్వజమెత్తారు. బిజెపి ప్రభుత్వం తమను బెదిరించడం కొనసాగించకూడదని, ఇది పెరియార్ భూమి, అన్నా భూమి, కలైంజర్ భూమి మరియు మన ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ పాలించే 'ఆత్మగౌరవ భూమి' అని ఉదయనిధి అన్నారు. ఈ నిరసనలో పాల్గొన్న వీసీకే అధ్యక్షుడు తోల్ తిరుమావళవన్ మాట్లాడుతూ, హిందీని విధించడం వెనుక బిజెపి ప్రభుత్వం ఉద్దేశం 'ఒకే దేశం, ఒకే భాష' అనే విధానాన్ని అమలు చేయడం, హిందీని జాతీయ భాషగా చేయడమేనని అన్నారు. ద్రావిడర్ కజగం అధ్యక్షుడు కె వీరమణి, డిఎంకె కోశాధికారి టిఆర్‌బాలు, టిఎన్‌సిసి అధ్యక్షుడు కె సెల్వపెరుంతగై, ఎండిఎంకె నేత వైకో, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి పి షణ్ముగం, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి ఆర్ ముత్తరసన్, తమిళగ వజ్వురిమై కట్చి వ్యవస్థాపకుడు టి వెల్మురుగన్, కెఎండికె అధ్యక్షుడు ఇఆర్ ఈశ్వరన్ నిరసనలో పాల్గొన్నారు.

# భారత్, ఖతార్‌ల వ్యూహాత్మక భాగస్వామ్యం



**న్యూఢిల్లీ :** భారత్, ఖతార్‌ల మధ్య సంబంధాలను వ్యూహాత్మక భాగస్వామ్యం స్థాయికి తీసుకెళ్ళేందుకు ఒప్పందం కుదిరింది. రెండు రోజుల పర్యటన కోసం భారత్‌కు వచ్చిన ఖతార్ అమీర్ తమిమ్ బిన్ హమద్ అల్ థానితో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మంగళవారం న్యూఢిల్లీలో భేటీ అయ్యారు. ఈ భేటీలో గాజాలో ఇజ్రాయిల్ దాడులతో సహా పలు అంశాలపై ఇరువురు నేతలు కూలంకషంగా చర్చించారని విదేశాంగ వ్యవహారాల శాఖ వెల్లడించింది. ఇరు దేశాల మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (ఎఫ్‌టిఎ) కుదుర్చుకునేందుకు గల అవకాశాలను ఇరు వర్గాలు అన్వేషించాయని తెలిపింది. ప్రస్తుతమున్న ద్వైపాక్షిక సంబంధాల స్థాయిని వ్యూహాత్మక భాగస్వామ్యం స్థాయికి తీసుకెళ్ళాలని ఇరు పక్షాలు భావించాయని మీడియాతో మాట్లాడుతూ కార్యదర్శి అరుణ్ కుమార్ చటర్జీ తెలిపారు. ద్వంద్వ పన్నులను నివారించే ఒప్పందంపై కూడా ఇరుపక్షాలు సంతకాలు చేశాయని తెలిపారు. ఇది కాకుండా వాణిజ్యం, పెట్టుబడులు, ఇంధనం, భద్రత వంటి పలు రంగాలతో పాటు ప్రాంతీయ, అంతర్జాతీయ వేదికలపై సహకారం పెంపునకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గల్ఫ్ సహకార మండలి సభ్య దేశాల్లో కువైట్, ఒమన్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, సౌదీ అరేబియాలతో భారత్ వ్యూహాత్మక భాగస్వామ్య ఒప్పందాలపై సంతకాలు చేసింది. పశ్చిమాసియాలో నెలకొన్న పరిస్థితులపై ఇరు పక్షాలు అభిప్రాయాలు పంచుకున్నారని సంబంధిత అధికార వర్గాలు తెలిపాయి.సౌదీ రాజధాని రియాద్‌లో ఐదు అరబ్ దేశాల సదస్సు జరగడానికి రెండు రోజులు ముందుగా ఖతార్ అమీర్ భారత్‌లో పర్యటించడం అందరి దృష్టిని ఆకట్టుకుంది. గాజాపై ట్రంప్ తాజా ప్రతిపాదన నేపథ్యంలో ఈ సదస్సు జరుగుతోంది. అమెరికా ఈ కొత్త విధానంపై భారత్ ఇంతవరకు తన వైఖరి వెల్లడించలేదు. ట్రంప్ కొత్త ప్రతిపాదన పాలస్తీనా జాతి ప్రక్షాళనకు ఉద్దేశించబడిందేనంటూ సర్వత్రా విమర్శలు, ఖండనలు వెల్లువెత్తుతున్న తరుణంలో భారత విదేశాంగ శాఖ కూడా దీనిపై స్పష్టమైన సమాధానం ఇవ్వకుండా దాటవేస్తోంది.భారత నావికాదళానికి చెందిన మాజీ కమాండర్ పూర్ణేంద్రు తివారీ ఇంకా ఖతార్ అదుపులోనే వుండడంపై కూడా ఇరు పక్షాలు చర్చించాయి. ఇదే కేసులోని మిగిలిన ఏడుగురు ఖైదీలను గతేడాది ఫిబ్రవరిలోనే స్వదేశానికి పంపించిన నేపథ్యంలో తివారీ విడుదల ఇంకా స్థానిక కోర్టుల్లో నలుగుతునే వుంది. ఖతార్‌లో భారతీయులు పెద్ద సంఖ్యలో పనిచేస్తున్నారని, దాదాపు 600మంది భారతీయులు ఖతార్ జైళ్ళలో మగ్గుతున్నారని ఛటర్జీ తెలిపారు. వీరిలో 85మంది భారతీయులకు గతేడాది క్షమాభిక్ష దొరికిందన్నారు.

TEL:T/TG/2024/0814
మన వెలుగు
ప్రతి వార్త ప్రజల వైపు తెలుగు దినపత్రిక
MANA VELUGU TELUGU DAILY



# పక్షులకు నీరు, ఆహారం ఏర్పాటు చేసిన విద్యార్థులు



**ముధోల్ (మన వెలుగు) ఫిబ్రవరి 19** :కుబీర్ మండలంలోని పల్సి గ్రామంలోని విద్యా భారతి పాఠశాల విద్యార్థులు వేసవికాలాన్ని దృష్టిలో ఉంచుకొని పక్షులకు నీరు, ఆహారం అందించేందుకు వినూత్నమైన ప్రయత్నం చేశారు. విద్యార్థులు స్వయంగా తయారు చేసుకున్న గుళ్ళను పాఠశాల ఆవరణలోని చెట్లకు కట్టి, వాటిలో ప్రతిరోజు పక్షులకు తాగునీరు, ఆహారం అందించేందుకు ముందుకొచ్చారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ, విద్యార్థులు తమ సృజనాత్మక ఆలోచనతో పక్షులకు సహాయం చేయడం ఎంతో ప్రశంసనీయం అని అన్నారు. పక్షులు వేసవిలో దాహంతో ఇబ్బంది పడకుండా నీరు, ఆహారం అందించేందుకు విద్యార్థులు స్వచ్ఛందంగా ముందుకు రావడం గొప్ప విషయమని పేర్కొన్నారు.ఈ మంచి కార్యక్రమాన్ని చూసిన గ్రామస్థులు, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు. పర్యావరణాన్ని పరిరక్షించే ఈ వినూత్న ఆలోచన ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలని కోరారు.

# ఘనంగా చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు



**ముధోల్ (మన వెలుగు) ఫిబ్రవరి 19 :** బైంసా మండలంలోని మహగం గ్రామంలో బుధవారం హిందూ వాహిని ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు ఆయన జీవితాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని పలువురు వక్తలు పిలుపునిచ్చారు దేశం కోసం పోరాడిన మహెూన్నత వ్యక్తుల బాటలో యువత పయనించాలని సూచించారు హిందూ వాహిని నాయకులు గ్రామ పెద్దలుయువకులు తదితరాలు పాల్గొన్నారు

# హెచ్ ఎఫ్ సి వి ఫౌండషన్ తృతీయ వార్షికోత్సవంలో ఎమ్మెల్యే

**- సంస్థ సేవలను కొనియాడిన ఏసిపి హన్మంత్ రావు**

**- ఎల్లవేళలా సైబర్ క్రైమ్ బాధితులకు అండగా ఉంటాం..**

**- హెచ్ ఎఫ్ సి వి ఫౌండషన్ స్థాపకుడు పులి అరవింద్ కుమార్**



**కూకట్పల్లి (మన వెలుగు) ఫిబ్రవరి 19** :హెచ్ ఎఫ్ సి వి ఫౌండషన్ సైబర్ క్రైమ్ బాధితులకు అండగా నిలవడం అభినందనీయమని శేరిలింగం పల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ అన్నారు. బుధవారం నియోజకర్గం పరిధిలోని కేపీ హెచ్ బి బస్టాప్ సమీపంలోని పి ఎన్ ఆర్ ఎంపైర్ లో జరిగిన హెల్ప్ ఫర్ సైబర్ విక్టిమ్స్ ఫౌండేషన్ తృతీయ వార్షికోత్సవానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా హెచ్ ఎఫ్ సి వి ఫౌండషన్ ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ వివిధ రకాలుగా సైబర్ క్రైమ్ నేరాలకి గురయిన బాధితుల సమస్యలను పరిష్కరించడం, ఎందరో జీవితాలకు భరోసాని, ధైర్యాన్ని ఇవ్వడం హెచ్ ఎఫ్ సి వి ఫౌండషన్ కి, స్థాపకుడు పులి అరవింద్ కుమార్ కె చెందిందిన్నారు. బాలానగర్ జోన్ ఏసిపి హన్మంత్ రావు మాట్లాడుతూ మూడు సంవత్సరాలుగా సైబర్ క్రైమ్ బాధితులకు సేవలందించడం అభినందనీయమని కొనియాడారు. సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. హెచ్ ఎఫ్ సి వి ఫౌండషన్ స్థాపకుడు పులి అరవింద్ కుమార్ మాట్లాడుతూ 2022 ఫిబ్రవరి 19న ప్రారంభమయిన తమ సంస్థ మూడవ వార్షికోవత్సవం చేసుకోవడం ఆనందంగా ఉందని, సంస్థ ఎల్లవేళలా సైబర్ క్రైమ్ బాధితులకు అండగా నిలుస్తుందని, తమ సేవలు మునుముందు ఇలాగే కొనసాగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జగద్గిరి గుట్ట సీఐ నర్సింహా, జీడిమెట్ల సీఐ మల్లేష్, ఎస్ ఐ లు శంకర్, రవి కిరణ్, అబ్దుల్, అడ్వకేట్ శ్వేత, బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు ఇమ్మడి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సారంగాపూర్ లో శివాజీ మహారాజు జయంతి



**నిర్మల్ ప్రతినిధి (మన వెలుగు) ఫిబ్రవరి 19** :సారంగాపూర్:మండలం కేంద్రంలో హిందూ వాహిని ఆధ్వర్యంలో హిందూధర్మ పరిరక్షకుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ 395 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.శివాజీచిత్ర పటానికి పూలమాలలు వేసి జెండా ను ఎగురవేసి మాట్లాడుతూ..ధైర్యానికి, ధీరత్వానికి మరో పేరు శివాజీ అని పలువురు పేర్కొన్నారు. సమాజ హితం కోసం పని చేసిన శివాజీ మహరాజ్ ని ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు.అనంతరం మిఠాయి పంపిణీ చేసారు..ఈ కార్యక్రమం లో బీజేపీ నాయకులు చంద్ర ప్రకాష్ గౌడ్, సామల వీరయ్య, దోకూర్ బీమలింగం, కె మహేష్ రెడ్డి,హిందూవాహిని సభ్యులు సత్యం, దొడ మహేష్, బింగి రంజిత్,శ్రీవర్ధన్, నవీన్, మల్లేష్, సుధాకర్. నవీన్,నరేష్, అనిల్, భూమేష్, రజినీకాంత్ సాయి. కృష్ణ.పలువురు పాల్గొన్నారు.

# మైనర్ బాలికపై అత్యాచారం కేసులో నిందితునికి

## 20 సంవత్సరాల జైలు, వెయ్యి రూపాయల జరిమాన

**మల్యాల (మన వెలుగు) ఫిబ్రవరి 19** :మల్యాల పోలీస్ స్టేషన్ పరిదిలోనికి చెందిన మైనర్ బాలికను నిందితుడు చెట్పల్లి నారాయణ అలియాస్ టోపీ నారాయణ (55) అనే వ్యక్తి అత్యాచారం చేసిన ఘటనలో నిందితుడిపై పోక్సో చట్టం కింద మల్యాల పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేయగా మల్యాల సిఐ రమణమూర్తి కేసును విచారించడం జరిగింది. ఫాస్ట్ ట్రాక్ స్పెషల్ కోర్టు కి ఆధారాలు సమర్పించగా పిపి కోర్ట్ డ్యూటీ అధికారులు సాక్షలను ప్రవేశపెట్టగా సాక్షులను విచారించిన న్యాయమూర్తి మతి నీలిమ బుధవారం నిందితుడికి 20 సంవత్సరాల కఠిన కారగార శిక్ష మరియు 1000 జరిమాన, బాధిత బాలికలకు 2 లక్షల రూపాయలు పరిహారం చెల్లించాలని తీర్పునిచ్చారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ ... సమాజంలో నేరం చేసిన వారు ఎవరూ శిక్ష నుండి తప్పించుకొలేరని పోలిసులు మరియు ప్రాసిక్యూషన్ వారు వ్యూహంతో న్యాయ విచారణ మరియు న్యాయ నిరూపణ వేగవంతగా జరిపి కచ్చితంగా శిక్షలు పడేలా చేస్తారని సూచించారు. పై కేస్ లో నిందితునికి శిక్ష పడటం పడటం లో కృషి చేసిన పీపీ రామకృష్ణ రావు,ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ ఇన్స్పెక్టర్ రమణమూర్తి, సీఎంఎస్ ఎస్.ఐ శ్రీకాంత్ , కోర్ట్ కానిస్టేబుల్ సాగర్ మరియు సీఎంఎస్ కానిస్టేబుల్స్ రాజు ,కిరణ్ కుమార్ లను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ప్రత్యేకంగా అభినందించారు.

# రోడ్డు ప్రమాదంలో గాయపడిన రోగికి

## 104 అంబులెన్స్ డ్రైవర్ సుభాష్ రక్తదానం



**ముధోల్ (మన వెలుగు) ఫిబ్రవరి 19 :** భైంసా ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో రోడ్డు ప్రమాదంలో కాలు విరిగిన గంగాధర్ (60) అనే రోగికి వైద్యులు శస్త్రచికిత్స అవసరమని తెలిపారు. అయితే, ఆపరేషన్ కోసం రక్తం అత్యవసరమైంది.భైంసా ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో రోడ్డు ప్రమాదంలో కాలు విరిగిన గంగాధర్ (60) అనే రోగికి వైద్యులు శస్త్రచికిత్స అవసరమని తెలిపారు. అయితే, ఆపరేషన్ కోసం రక్తం అత్యవసరమైంది.ఈ నేపథ్యంలో ముధోల్ ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న 104 అంబులెన్స్ డ్రైవర్ సుభాష్ స్పందించి స్వచ్ఛందంగా రక్తదానం చేసి రోగికి ప్రాణదానం చేశారు. ఈ సందర్భంగా సుభాష్ మాట్లాడుతూ, "ఒకరికి రక్తం ఇవ్వడం వల్ల వారి ప్రాణాలు కాపాడతాం. ప్రతి ఒక్కరూ రక్తదానం చేయడం అలవాటు చేసుకోవాలి" అంటూ పిలుపునిచ్చారు.రక్తదాత సుభాష్‌ను పలువురు అభినందించి, శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో భైంసా బ్లడ్ డోనర్స్ గ్రూప్ నిర్వాహకులు సురేష్, రక్తనిది నిల్వ సిబ్బంది, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.ఈ నేపథ్యంలో ముధోల్ ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న 104

అంబులెన్స్ డ్రైవర్ సుభాష్ స్పందించి స్వచ్ఛందంగా రక్తదానం చేసి రోగికి ప్రాణదానం చేశారు. ఈ సందర్భంగా సుభాష్ మాట్లాడుతూ, "ఒకరికి రక్తం ఇవ్వడం వల్ల వారి ప్రాణాలు కాపాడతాం. ప్రతి ఒక్కరూ రక్తదానం చేయడం అలవాటు చేసుకోవాలి" అంటూ పిలుపునిచ్చారు.రక్తదాత సుభాష్‌ను పలువురు అభినందించి, శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో భైంసా బ్లడ్ డోనర్స్ గ్రూప్ నిర్వాహకులు సురేష్, రక్తనిది నిల్వ సిబ్బంది, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

# ఘనంగా చత్రపతి శివాజీ జయంతి వేడుకలు



**ముధోల్ (మన వెలుగు) ఫిబ్రవరి 19 :** బైంసా పట్టణంలో తన మతాన్ని కాపాడుకుంటూ, పరమత సహనంతో రాజ్యాన్ని పాలించిన లౌకిక పాలకుడు, ధీశాలి, రాజ నీతిజ్ఞుడు, పటిష్ట మరాఠా సామ్రాజ్య స్థాపకుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా జనసేన పార్టీ తరపున ఘన నివాళులు అర్పించిన జనసేన పార్టీ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు సుంకేట మహేష్ బాబు ఆ మహనీయుడి చరిత్ర ను కొనియాడారు.భరతమాత మొఘలుల గుప్పిట్లో చిక్కుకుని విలవిల్లాడుతున్న సమయంలో ఓ శక్తి ఈ గడ్డపై పురుడు పోసుకుంది. ఖడ్గం చేత పూని ప్రళయ కాల రుద్రరూపాన్ని ధరించింది. మొఘల్ సామ్రాజ్యపు పునాదుల్ని బద్దలుగొట్టింది.ఓటమన్నదే లేకుండా ఒక్కో సామ్రాజ్యాన్ని జయిస్తూ మహా సామ్రాజ్యాన్ని స్థాపించారు.భరతజాతికి ఊపిరిలూదిన మహావీరుడు ఆయనే ఛత్రపతి శివాజీ మహారాజ్ ఆ కారణజన్ముడి జయంతి సందర్భంగా యువకులు ఆయనను ఆదర్శంగా తీసుకోని ముందుకు వెళ్లాలని కోరుతున్నాం.

# గ్రీవెన్స్ డే బాధితులకు సత్వర న్యాయం



**ముధోల్ (మన వెలుగు) ఫిబ్రవరి 19** :భైంసా పట్టణంలో ప్రజలకు సత్వర న్యాయం అందించేందుకు భైంసా సబ్ డివిజన్ పరిధిలో ప్రతి బుధవారం గ్రీవెన్స్ డే నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఐపీఎస్ తెలిపారు. ఫిబ్రవరి 19న జరిగిన గ్రీవెన్స్ డే సందర్భంగా ఆమె మాట్లాడుతూ, బాధితులు నేరుగా తమ ఫిర్యాదులను పోలీసు అధికారుల దృష్టికి తీసుకురావాలని, వాటిని వేగంగా పరిష్కరించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారుల నుంచి వినతిపత్రాలు స్వీకరించి, ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు వెంటనే ఫోన్ ద్వారా సమాచారం అందజేసి, చట్టపరంగా పరిష్కరించాలని ఆదేశించారు. అసాంఘిక శక్తులు, నేరస్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని, శాంతి భద్రతలకు భంగం కలిగించే ఏ చర్యనైనా సహించేది లేదని ఆమె స్పష్టం చేశారు.గ్రీవెన్స్ డే ఫిర్యాదుల పరిష్కారం ఎంత మేరకు జరిగిందో నిరంతరం సమీక్షిస్తామని, ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తున్నామని ఎస్పీ తెలిపారు. ప్రజలు ఈ కార్యక్రమాన్ని ఉపయోగించుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని ఆమె కోరారు.

# పురుగుమందులు వాడకం జాగ్రత్తలపై

## రైతులకు అవగాహన సదస్సులు



**నిర్మల్ ప్రతినిధి (మన వెలుగు) ఫిబ్రవరి 19 :** మామడ మండలం పరిమండల్ గ్రామంలో బుధవారం ఇన్సెక్టిసైడ్స్ ఇండియా లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో ప్రొడక్ట్ స్టీవార్డ్ షిప్ డే (పురుగుమందులు పిచికారి చేసేటప్పుడు తీసుకోవలసినటువంటి జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమం) నిర్వహించారు. ఈ సందర్భంగా కంపెనీ సీనియర్ సేల్స్ ఆఫీసర్ సామ గణేష్ రెడ్డి, సేల్స్ ఆఫీసర్ మాణిక్యం వెంకటేష్, సింగడి నర్సింగ్ రెడ్డిలు మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని ఈ రోజు మన దేశ వ్యాప్తంగా ఆయాగ్రామాల్లో ఐ.ఐ.ఎల్. కంపనీ వారు నిర్వహిస్తున్నట్లు చెప్పారు.ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ గాలికి ఎదురుగా స్ప్రే చేయరాదని, చిన్న పిల్లలతో స్ప్రే చేయించవద్దని, ముఖానికి హెల్మెట్, నోటికి మాస్క్, చేతులకు గ్లౌజులు, కళ్ళ జోడు ధరించాలని, చేతులు మొత్తం ప్యాక్ అయ్యేలా డ్రెస్ ధరించాలన్నారు, తంబాకు గుట్కాలు తినకూడదని, చేతులు సబ్బుతో శుభ్రంగా కడుక్కున్నతర్వాతనే ఏదైనా తినటం, త్రాగటం చేయాలన్నారు. మందులు వాడటం వల్ల మనుషులపై, భూమిపై, పంటలపై పడే ప్రభావం గురించి, పురుగుమందు డబ్బాలపై ఉండే ఎరుపు, పసుపుపచ్చ, నీలిరంగు, ఆకుపచ్చ రంగులతో కూడిన ప్రమాదపు ఆవశ్యకత ఈ కార్యక్రమంలో ఇన్సెక్టిసైడ్స్ ఇండియా లిమిటెడ్ కంపెనీ ఉద్యోగులు గుడాల.నవీన్, కె.అజయ్ కుమార్, టి.ముత్యంరెడ్డి ,జి.శ్రీకాంత్, బి.నరేష్ తో పాటు , గ్రామ రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు రైతులు కంపనీ వారికి ధన్యవాదాలు తెలియజేశారు. ఇలాంటి అవగాహన కార్యక్రమాలు రైతులకు చాలా అవసరమని, ప్రభుత్వం ద్వారా ఇలాంటి అవగాహన సదస్సులు ఏర్పాటుచేస్తే రైతులకు ఎంతో మేలు కలుగుతుందని సూచించారు.

# నిఘా సంస్థల పనితీరును మెరుగు పరచాలి



- పోలీస్ శాఖ నుండి "అనిశా" ను వేరు చేయండి
- రాజకీయ ఒత్తిడి లేని పోలీస్ విధులను సంస్కరించండి
- నేర రహిత సమాజం కై గ్రామ కమిటీలను నియమించండి
- మేడా శ్రీనివాస్ , సూచనలురాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్

**నిర్మల్ ప్రతినిధి (మన వెలుగు) ఫిబ్రవరి 19 :** నేర పరిశోధన ను సాధారణ పోలీసులు నుండి వేరు చేయాలని రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ (అర్పిసి)ప్రధాన కార్యాలయంలో జరిగిన పార్టి వారాంతపు సమావేశంలో అర్పిసి వ్యవస్థాపక అధ్యక్షులు మేడా శ్రీనివాస్ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు .నిఘా వ్యవస్థలు నేర సమాచారాన్ని సేకరించటంలో నైపుణ్యతను కోల్పోతున్నారని , సమాజంలో మత్తు ప్రధార్ధాలు , నకిలీ సరుకుల ముఠాల అక్రమాల ప్రమాదాలను గుర్తించటంలో పూర్తిగా వైఫల్యం చెందుతున్నారు . నిఘా విభాగాల్లో పని చేస్తున్న కొంతమంది దిగువ స్థాయి వారికి సరైన అక్షర విజ్ఞానం తో పాటుగా అందుబాటులో ఉన్నటు వంటి సాంకేతిక పరిజ్ఞానాన్ని సైతం ఉపయోగించుకోవటం చేత కావటంలేదు . స్థానిక సమాచారాన్ని లౌక్యంగా స్నేహ బావంతో రాబెట్టుకునే వద్ద కూడా అహం తో విలువైన సమాచారాన్ని సేకరించలేక పోతున్నారు . శాంతి భద్రతలకు అత్యంత ప్రాధాన్యత గలది నిఘా విభాగం అని మరిచిపోతున్నారు. కేవలం జీతం కోసమే పని చేస్తున్నట్టుగా విధులు నిర్వహించడం బాధాకరమని , చేసే పనిలో సోషల్ రెస్పాన్సిబులిటీ కనపడక పోవటం బాధాకారం . పౌరులకు, సమాజానికి ఎంతో బాధ్యతగా రక్షణ కల్పించాల్సిన విభాగాల్లో నిఘా విభాగం అత్యంత కీలకమైనదని వీరు మరువ కూడదు . నిఘా విభాగాల అజగ్రత్త , నిర్లక్ష్యం కారణంగా జరిగే నేరాలు , ఘోరాలు యాదేచ్ఛగా జరుగుతున్నాయని , అందుకు సంబందించిన రక్షణపై నిఘా విభాగలు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించటం అశ్యాస్పందంగా బావించాలి . నిఘా విభాగాల్లో విధులు నిర్వహించే వారు హాజరు పట్టికకు ఇచ్చే ప్రాధాన్యత సామర్థ్యనికి ఇవ్వకపోవటం దురదృష్టం . నిఘా సంస్థలకు ప్రభుత్వాలు సహకరిస్తేఏ ఒక్క నేరం కూడా జరగని విధంగా దమ్ము చూపించే దృఢమైన సత్తా మన నిఘా వ్యవస్థల వద్ద వున్నప్పటికి రాజకీయ అవినీతి కాలుష్యంతో నిఘా వ్యవస్థలకు గ్రహణం పట్టిస్తున్నారని ఆయన తీవ్ర ఆవేదన చెందారు .అవినీతి లో ఎక్కువగా ఆరోపణలు వెల్లు ఎత్తుతున్న పోలీస్ శాఖనే అవినీతి నిరోధక శాఖ(అనిశా)తో కలిసి విధులు నిర్వహించడం కారణం అవినీతిని నియంత్రించ లేక పోతున్నారని , సత్ఫలితాలు రావటం లేదని , ప్రతి ప్రభుత్వ శాఖ లోను అవినీతి సొమ్ములు ఇవ్వనిదే ఏ ఒక్క పని కాదనేది జగమెరిగిన సత్యం అని , సబ్ రిజిస్ట్రార్, తహసీల్దార్ ల కార్యాలయాల వద్ద లంచం అడిగితే మాకు ఫోన్ చేయండి అంటు అనిశా వారు పెట్టే బోర్ధులను చూసే ప్రజలు , ఆ కార్యాలయాలకు వచ్చే వారు ఆ ప్రకటలను చూసి నవ్వుకుంటున్నారు . కొంతమంది అయితే "అనిశా" మూలంగా సామాన్యులకుఏ ఒక్క ఉపయోగం లేక పోయిందని , అవినీతికి బాగా అలవాటు పడిన కొంతమంది పోలీస్ లకే అనిశా లో విధులు నిర్వహించడం దొంగే దొంగ దొంగ అన్నట్టుగా వుందని బాహటంగానే విమర్శలు గుప్పిస్తున్నారు . అనిశా వారి కంటికి ఎప్పుడు దిగువ స్థాయి సిబ్బంది మాత్రమే కనపడతారని , అప్పుడప్పుడు మొక్కు బడిగా ట్రాప్ లు వేసి జైలుకు పంపుతారని , అది కూడా ఎక్కువగా ఇతర శాఖలకు సంబందించిన దిగువస్థాయి సిబ్బందినే పట్టుకుంటారనే బలమైన విమర్శలు సైతం అనిశా పై వున్నాయి . అధికారి , ఉన్నత అధికారి అవినీతిని ప్రోత్సహించక పోతే ఏ దిగువస్థాయి సిబ్బంది లంచాలు తీసుకునేటందుకు సాహాసించరని , కొన్ని కొన్ని అనిశా ట్రాప్ లు కోర్టులో కేసులు బలహీన పడే విధంగా ముద్దాయిలకు అనుకూలంగా కేసును నీరుగార్చటం కూడా ఈ తరహా అధికార దుర్వినియోగ చర్యలకు కారణం అవుతుంటాయి . సాధారణ పోలీస్ గా పనిచేస్తున్న సమయంలో అనిశా కేసులో పట్టుబడి జైలుకు వెళ్లి కాల క్రమంలో తిరిగి అనిశా లోకే బదిలి పై వచ్చి విధులు నిర్వహించటం ఆశ్యాస్పదంగా ఉంటుంది . ప్రభుత్వం పోలీస్,అనిశా లను ఒకే శాఖగా నిర్వాహణ జరుపటం కారణంగా మంచి ఫలితాలు లేకపోగా అవినీతి రోజు రోజుకు పెరిగిపోతుందన్నారు . అనిశా నిర్వహణకు ప్రభుత్వ ధనం ఏటా 100 కోట్లు నిరుపయోగంగా వృధా అవుతుందనేది యాదార్థ ఘటన . అనిశా లో బాధితుల ఫిర్యాదులు గుట్టలు గుట్టలుగా పేరుకుపోవటం తప్ప బాధితులకు మేలు జరిగిన సంఘటనలు లేకపోతున్నాయి . అనిశా ను పోలీస్ శాఖ కు సంబంధం లేని విధంగా ఒక ప్రత్యేక విభాగన్ని ఏర్పాటు చేస్తేనే అవినీతి నియంత్రణ సాధ్యం అవుతుందని అనేకమంది మేధావులు , శాస్త్రవేత్తల అభిప్రాయాలు , సూచనలు వున్నాయి . అవినీతి నియంత్రణపై ప్రభుత్వాలకు చిత్తశుద్ధి లేకపోయింది . పోలీస్ %-% అనిశా లను వేరు చేయనంత కాలం అవినీతి పెరగటం తప్ప నియంత్రణ సాధ్యం కాదని ఆయన అభిప్రాయపడ్డారు .నిరంతరం మానసిక ఒత్తిడితో నిండి ఉన్నటువంటి పోలీస్ విధులకు రాజకీయ ఒత్తిడిలు తొడయ్యి పోలీసుల మానసిక పరిస్థితులను అనారోగ్యాలకు , ఆత్మహత్యలకు దారి తీస్తున్నాయని , పోలీస్ లలో దిగువస్థాయి ఉద్యోగిని బానిసగా కాకుండా గౌరవం గాను, ఆప్యాయత తోను పలకరించే విధంగా ఉన్నత అధికారులు తీరు ఉంటేనే పోలీసులు రెట్టించిన ఉత్సాహంతో త్వరిత గతిన నేరాలను చెందించగలరని , పోలీసులకు ఒక ప్రక్క రాజకీయ ఒత్తిడిలు , ఉన్నత అధికారుల వేదిపులు పోలీస్ వారి వ్యక్తిగత జీవితాలకు పెను ప్రమాదాలను కలిగిస్తున్నాయి . పోలీస్ ఉద్యోగం భయంతో చేసేది కాదని , బాధ్యతతోను చేసేదని గుర్తించాలి . రాజకీయ ఒత్తిడిలు , అధికారుల ఆదేశాల అమలుపై దృష్టి పెట్టాలో , శాంతి భద్రతల సమస్యలపై దృష్టి సారించాలో సాధారణ పోలీసులకు అర్థం కాక ప్రజల్లో వ్యతిరేకతను మూట గట్టుకుంటున్నారు . రాజకీయ పాలకుల సౌలభ్యార్థం ప్రోటోకాల్ పోలీస్ లను ప్రత్యేకంగా నియమించుకోవాలని , ఉన్నత అధికారులు దిగువస్థాయి పోలీస్ లపై ఆప్యాయ్యతను కనపరచి వారి ఆత్మగౌరవానికి తోడ్పాటునివ్వాలని , తద్వారా మెరుగైన శాంతి భద్రతలు , ప్రజల మన్ననలు పోలీస్ లకు దక్కుతాయని , నేరాలు తగ్గుముఖం పట్టే పరిస్థితులు ఏర్పడతాయని , ఈ తరహా సంస్కరణలు పై దృష్టి సారిస్తే అసంతృప్తితో విధులు నిర్వహించే పోలీసులు సైతం నిజాయితీగా విధులు నిర్వహించి కుటుంబాలతో సంతోషకరమైన జీవితాలు గడుపుతారని ఆయన ధీమా వ్యక్త పరిచారుఎప్పటి కప్పుడు నేరాలు తగ్గుముఖం పట్టే విధంగా ప్రభుత్వం , పోలీసులు కొత్త కొత్త వ్యూహాలను అన్వేషించాలని , భద్రత వున్న చోటనే వ్యవస్థ భద్రతగా వుంటుందని , రాజకీయ ఒత్తిడిలకు , వేధింపులకు తలోగ్గి ఎంతో గొప్ప గొప్ప ఆశయాలు, లక్ష్యాలు ఉన్నటువంటి పోలీస్ ఉన్నత అధికారులు సైతం నిరుత్సాహంతో మెరుగైన విధులపై దృష్టి సారించలేకపోవటం బాధాకరం . నేరాలు తగ్గుముఖం పట్టాలంటే పోలీసులకు , ప్రజలకు మధ్య సాన్నిహిత్యం ఉండాలి , ఆ సంబంధాలు ప్రేమగాను , ఆప్యాయత గాను వుండే విధంగా పోలీసులు ప్రజలతో ఇమిడిపోవాలి. నేరాలు వేగంగా తగ్గటానికి ప్రత్యేక మార్గాలను అన్వేషించే దిశగా ప్రభుత్వం , పోలీస్ శాఖ అడుగులు వేయాల్సిన గురుతర భాద్యతను అందిపుచ్చుకోవాల్సిన అవసరం ఆసన్నమైనదిగా ఆలోచించాలి . అందులో భాగంగా గ్రామ కమిటీలను నియమించాలి , పోలీస్ లకు ఎఫ్ ఐ ఆర్ దాఖలు చేయటం వరకు మాత్రమే భాద్యతను అప్పగించి నేర పరిశోధనకు ఒక ప్రత్యేక మైన ఇన్వెస్టిగేషన్ పోలీస్ విభాగాన్ని ఏర్పాటు చేసిన నాడే నేరాలు నియంత్రింపబడతాయి . నేరస్తులకు ఖచ్చితమైన శిక్షలు విధింపబడతాయి . కేవలం జీతాలు కోసమే ఉద్యోగాలు చేస్తేనే చాలు అనుకుంటే వ్యవస్థతో బాటుగా సమాజం , మనం, మన బిడ్డలు సైతం తీవ్రంగా నష్ట పోతామని అర్పిసి అధ్యక్షులు మేడా శ్రీనివాస్ హెచ్చిరించారు ..సభకు అర్పిసి సీనియర్ సెక్యులర్ పెంద్యాల కామరాజు అధ్యక్షత వహించారు .ఈ సమావేశంలో అర్పిసి సెక్యూలర్స్ సర్వశ్రీ సిమ్మా దుర్గారావు , లంక దుర్గప్రసాద్ , దుద్దే త్రినాద్ , వర్ధనపు శరత్ కుమార్ , ఆకుల మణికాంత్ , మోర్త ప్రభాకర్, దుద్దే త్రినాద్ , వల్లి శ్రీనివాసరావు, దోషి నిషాంత్ , వాడపల్లి జ్యోతిష్ , గుడ్ల సాయి దుర్గా ప్రసాద్ , బసా సోనియా , సుంకర వెంకట భాస్కర రంగారావు, చల్లా సాంబశివరావు, అడపా శేషగిరి , మాసా అప్పాయమ్మ , కుదుపూడి పార్థసారధి , దోషి మోక్ష, దోషి సుజల్ , తదితరులు పాల్గొనియున్నారు.

# ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ కమిషనర్కు

# జిల్లా కలెక్టర్ ఘనంగా స్వాగతం

**నిర్మల్ ప్రతినిధి (మన వెలుగు) ఫిబ్రవరి 19 :** నా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ స్థల సేకరణ పై బుధవారం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ తో సెక్రెటరీ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ కమిషనర్ కృష్ణ ఆదిత్య సమావేశం నిర్వహిస్తున్నారు ఈ సందర్భంగా ఆదిలాబాద్ కలెక్టర్కు చేరుకున్న ఆయనకు నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినయ్ పూల మొక్కలను అందించే ఘనంగా స్వాగతం పలికారు ఆమెతో పాటు ఆదిలాబాద్ కలెక్టర్ రాజర్షి షా ఉన్నారు



# బ్యాంకులు ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి

- బ్యాంకులు రుణాలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలి
- అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్




**నిర్మల్ ప్రతినిధి (మన వెలుగు ) ఫిబ్రవరి 19 :** జిల్లా బ్యాంకులు ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని, రుణాల మంజూరులో ఆలస్యం కాకుండా చూడాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్ సూచించారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కన్సాలిటేటివ్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బ్యాంకు అధికారులతో మాట్లాడిన అదనపు కలెక్టర్, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా అందించే రుణాలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాల్సిన అవసరాన్ని వివరించారు.వెనుకబడిన తరగతుల ప్రజలు, మహిళా స్వయం సహాయక సంఘాలు, రైతులు పొందే రుణాలను సమయానికి మంజూరు చేయాలని ఆయన సూచించారు. సైబర్ నేరాల గురించి ప్రజలకు బ్యాంకు సిబ్బంది అవగాహన కల్పించాలని సూచిస్తూ, ఈ మోసాలను అరికట్టేందుకు బ్యాంకులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. ఇప్పటివరకు ప్రజలకు బ్యాంకులు అందించిన రుణాల వివరాలను కూడా అదనపు కలెక్టర్ సమీక్షించారు.సమావేశం అనంతరం అదనపు కలెక్టర్ చేతుల మీదుగా 2025-26 జిల్లా పొటెన్షియల్ లింకుడ్ క్రెడిట్ ప్లాన్ సంచికను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ గోపాల్, నాబార్డు డిడిఎం వీరభద్రుడు, డిఆర్డిఓ విజయలక్ష్మి, తెలంగాణ గ్రామీణ బ్యాంక్ రీజనల్ మేనేజర్ రామారావు, ఆర్బిఐ ఎల్బీఓ దేవ్ జిత్ బారువ తదితర అధికారులు, బ్యాంకర్లు పాల్గొన్నారు.

# పోతారాజుల స్మశాన భూ వివాదం

- లబ్దిదారుడు న్యాయం కోరుతూ ఆందోళనకు సిద్ధం




**ముధోల్ (మన వెలుగు) ఫిబ్రవరి 19 :** భైంసా మండలంలోని మహాగాం గ్రామంలో పోతారాజులకు కేటాయించిన భూమి వివాదాస్పదమైంది. లబ్దిదారుడు చంద్రే లక్ష్మణ్ మాట్లాడుతూ, 80 ఏళ్ల క్రితం అప్పటి ప్రభుత్వం సర్వే నంబర్ 265లో పోతారాజులకు భూమి కేటాయించిందని, అక్కడ అంత్యక్రియలు నిర్వహించేవారని తెలిపారు. అయితే, అదే గ్రామానికి చెందిన ఓ వ్యక్తి అక్రమంగా భూమిని స్వాధీనం చేసుకుని, పంట సాగు చేస్తున్నాడని ఆరోపించారు.భూమికి సంబంధించిన అన్ని ధృవపత్రాలు తన వద్ద ఉన్నప్పటికీ అధికారుల నుంచి స్పందన రాలేదని చంద్రే లక్ష్మణ్ ఆవేదన వ్యక్తం చేశారు. తన హక్కును సాధించుకునేందుకు ఎన్నిసార్లు పిర్యాదు చేసినా ఎటువంటి చర్యలు తీసుకోలేదని, వెంటనే భూమిని తిరిగి ఇప్పించాలని, అలాగే నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు.అధికారులు తక్షణం స్పందించి, న్యాయం చేయకపోతే నిరసన కార్యక్రమాలు చేపడతామని లబ్దిదారుడు హెచ్చరించారు. స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులు ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణించి చర్యలు తీసుకోవాలని లబ్దిదారుడు హెచ్చరించారు

# ఇసుకను అక్రమంగా తరలిస్తే చర్యలు తప్పవు

- అక్రమ ఇసుక రవాణా,మైనింగ్‌ను నిరోధించడానికి ప్రతి మండల స్థాయిలో ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ టీం
- జిల్లా ఎస్పి అశోక్ కుమార్





**జగిత్యాల ప్రతినిధి (మన వెలుగు) ఫిబ్రవరి 19 :** జిల్లా పరిధిలోని అక్రమ ఇసుక రవాణా ను నియత్రించేందుకు పోలీస్ శాఖ ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతోందని జిల్లా ఎస్పి శ్రీ అశోక్ కుమార్ ఐపిఎస్ గారు తెలిపారు. ఇందులో భాగంగా ధర్మపురి మండలంలోని దమ్మన్నపేట మరియు అరెపెల్లి గ్రామాల్లోని గోదావరి నది ఇసుక రీచ్ వాగు లను జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ తో కలిసి పరిశీలించారు. అక్రమ ఇసుకను రవాణా చేసే లారీలు మరియు ట్రాక్టర్లను తనిఖీ చేయడానికి అనేక ప్రదేశాలలో చెక్‌పోస్టులు ఏర్పాటు చేయడం జరుగుతుందని,అక్రమ ఇసుక రవాణా మరియు మైనింగ్‌ను నిరోధించడానికి ప్రతి మండల స్థాయిలో ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ టీంలను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఇసుక అక్రమ రవాణాకు సంబంధించి ఎలాంటి సమాచారం ఉన్నా వెంటనే సంబంధిత పోలీసు అధికారులకు సమాచారం అందించాలని కోరారు. ఇసుక అక్రమ రవాణా కు పాల్పడే వారి పై కేసులు నమోదు చేయడం తో పాటుగా వాహనాల ను సీజ్ చేయడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా గోదావరి నది తీరంలో అక్రమ ఇసుక రవాణా చేస్తున్న 4 ట్రాక్టర్లు ఇసుక లోడు తో ఉన్న వాహనాలను స్వయంగా పట్టుకున్నారు.

# శ్రీ సేవాలాల్ మహారాజ్ మందిరంలో మాజీ ఎమ్మెల్యే

**ముధోల్ (మన వెలుగు) ఫిబ్రవరి 19 :** కుబిర్ మండలలోని రంగ శివున్ని తండాలో శ్రీ జగదాంబ మాత, శ్రీ సేవాలాల్ మహారాజ్ మందిరంలో మాజీ శాసనసభ్యులు జి విట్టల్ రెడ్డి బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం శ్రీ ప్రేమ్ సింగ్ మహారాజ్ ఆశీస్సులు తీసుకున్నారు ఆయన వెంట మాజీ జెడ్పిటిసి, శంకర్ చావాన్,మాజీ ఏఎంసీ చైర్మన్ సంతోష్, మాజీ సర్పంచులు విజయ్, దత్తురం పటేల్, దిగంబర్ పటేల్, సాయినాథ్ ఆలయ కమిటీ సభ్యులు ఉన్నారు.

TEL:T/TG/2024/0814
మన వెలుగు
ప్రతి వార్త ప్రజల వైపు తెలుగు దినపత్రిక
MANA VELUGU TELUGU DAILY



## ఉదయాన్నే ఈ టిప్స్ పాటిస్తే, మీ మైండ్ షార్ప్‌గా పనిచేస్తుందంట




మెదడు ఉత్తేజంగా పనిచేయడానికి ప్రతి రోజూ ఉదయాన్నే కొన్ని టిప్స్ పాటించాలంట. కొన్నిసార్లు మన మెదడు అలసిపోతుంది. దీంతో అసలు ఏపని సరిగా చేయాలనిపించదు. అందువలన మనం మార్నింగ్ లేచిన తర్వాత కొన్ని చిట్కాలు పాటించడం ద్వారా మన మెదడు పనితీరు మెరుగుపడి, జ్ఞాపకశక్తి పెరుగుతుందంట.మార్నింగ్ లేవగానే గ్లాస్ వాటర్ తాగాలంట. డీ హైడ్రేషన్ వలన మన మెదడు కాస్త మసకబారుతుంది. దీంతో మనకు ఎక్కువ ఆలోచనలు రావు. అందువల్ల, టీ లేదా కాఫీలు తాగడానికి ముందు తప్పకుండా నీరు తాగాలి అంటున్నారు నిపుణులు. అంతే కాకుండా ప్రతి రోజూ వ్యాయామం చేయడం వలన మనలో ఆత్మవిశ్వాసం పెరుగుతంది. మీర ముఖ్యంగా సూపర్ మ్యాన్ ఫోజ్ ఆసనం వేయాలంట. దీని వలన మన మెదడు పనితీరు మెరుగుపడుతుంది. అదేవిధంగా, టిఫిన్ చేయడానికి ముందు వాన్ నట్స్, బ్లూ బెర్రీలు, డార్క్ చాక్లెట్స్ తినడం కూడా ఆరోగ్యానికి మంచిదంట. ఇందులో యాంటీ ఆక్సిడెంట్స్, ఓమేగా 3 కొవ్వు ఆమ్లాలు పుష్కలంగా ఉండటం వలన దీని వలన జ్ఞాపకశక్తి పెరుగుతుంది. ఉదయం లేచిన తర్వాత ఒకసారి మీరు నిన్న చేసిన ఐదు పనులను వరుసగా గుర్తుచేసుకోవడం, ఒక చిన్న కోట్‌ను కంఠస్థం చేసుకుని, తర్వాత పునరావృతం చేయడం వలన మెదడు పనితీరు బాగుంటుంది. ఇలాంటి మానసిక వ్యాయామాలు నాడీ సంబంధాలను బలోపేతం చేస్తాయి. జ్ఞాపకశక్తి వేగాన్ని మెరుగుపరుస్తాయి. ఉదయం లేవగానే ముందుగా నవ్వండి. నవ్వడం వల్ల డోపమైన్ పెరుగుతుంది, ఇది జ్ఞాపకశక్తి, ప్రేరణను పెంచే న్యూరోట్రాన్స్మిటర్. మార్నింగ్ నవ్వడం వలన మన మైండ్ షార్ప్ గా పని చేస్తుంది అంటున్నారు నిపుణులు.

## మంచి సువాసన వెదజల్లే మొక్కలను ఇంట్లో ఎందుకు పెట్టుకోరు...?




మల్లెపూలు చూడటానికి ఎంతో అందంగా ఉంటాయి. అంతే కాకుండా ఇవి మంచి సువాసనను వెదజల్లుతాయి. చాలా మంది మహిళలు వీటిని ఎక్కువగా ఇష్టపడుతుంటారు. అయితే అంతగా ఇష్టపడే ఈ మల్లెపూల చెట్లను ఇంట్లో పెంచుకోవడానికి ఎవరూ ఆసక్తి చూపరు. చాలా మంది ఇంట్లో మనీ ఫ్లాంట్ లాంటి షోకేజ్ ట్రీస్ ను పెంచుకుంటుంటారు. కానీ సువాసన వెదజల్లే మల్లె చెట్టును పెంచుకోరు. అయితే దీనికి ఓ కారణం ఉన్నదంట. చాలా మంది ఇంట్లో మనీ ఫ్లాంట్ లాంటి షోకేజ్ ట్రీస్ ను పెంచుకుంటుంటారు. కానీ సువాసన వెదజల్లే మల్లె చెట్టును పెంచుకోరు. అయితే దీనికి ఓ కారణం ఉన్నదంట. మల్లె చెట్టు దరదృష్టాన్ని తెచ్చి పెడుతుంది అంటున్నారు పండితులు. మరీ ముఖ్యంగా ఈ చెట్టును తప్పుడు దిశలో నాటడం వలన ఇంట్లో అశాంతి నెలకొనడం, ఆర్థికసమస్యలు తలెత్తడం జరుగుతుందంట. అందుకే ఈ మొక్కను ఇంటి పరిసరాల్లో నాటేటప్పుడు ఉత్తరం, తూర్పు లేదా ఈశన్యంలో నాటాలంటున్నారు నిపుణులు.మల్లె మొక్కను ఇంటి లోపల పెట్టుకోవడం వలన అది ఇంటిలోని సంపదను నాశనం చేస్తుందంట. అంతే కాకుండా, దీనిని ఇంట్లో పెంచుకోవడం వలన అలెర్జీ వంటి సమస్యలు తలెత్తుతాయంట. మల్లె మొక్కను ఇంట్లో పెట్టుకోవడం వలన వీటి వాసనకు తేనెటీగలు ఇంట్లో దూరే అవకాశం ఉంది. దీంతో చిన్నపిల్లలను లేదా ఎవరినైనా ఇవి కుట్టే అవకాశం ఉన్నందున ఇంటిలోపల ఈ మొక్కను పెంచుకోరంట.

## అప్పుల భారంతో ఇబ్బంది పడుతున్నారా..?




అర్థిక సమస్యలు, అప్పుల భారంతో ఇబ్బంది పడుతున్నారా..? వాస్తు శాస్త్రం కొన్ని మార్పులను సూచిస్తుంది. ఇవి ఇంట్లో శుభ శక్తులను ఆహ్వానించి ఆర్థిక పురోగతికి దోహదం చేస్తాయని చెబుతున్నారు. కొన్ని మార్పులు ఇంట్లో చేయడం ద్వారా మంచివైబ్రేషన్లు పెరిగి సంపద రాక ఆస్కారం కలుగుతుంది. ఇంటి ప్రవేశద్వారం దగ్గర వేప లేదా మామిడి చెట్లు నాటడం, ఇంట్లో గంగాజలం చల్లడం, పసుపు ముద్దను దిండు కింద ఉంచడం వంటివి అదృష్టాన్ని పెంచుతాయి. మంగళవారం హనుమాన్ పూజ, ఇంటి వంటగదిని శుభ్రంగా ఉంచడం, నైరుతి దిశలో శ్రీమహావిష్ణువు చిత్రాన్ని ఉంచడం కూడా ఆర్థిక పురోగతికి దోహదం చేస్తాయి. ఇంట్లో సరైన మార్పులు చేసి సంపద, శ్రేయస్సు పొందండి. ఇంటి ప్రవేశద్వారం వద్ద చెట్లు నాటడం, ఇంటి గుమ్మానికి దగ్గరగా మామిడి, వేప లేదా అశోక చెట్లను పెంచడం శుభ ఫలితాలను ఇస్తుంది. వాస్తు ప్రకారం.. ఇవి ఇంట్లోకి నెగటివ్ ఎనర్జీ రాకుండా అడ్డుకుంటాయి. ప్రతి రోజు సాయంత్రం భగవంతుడిని పూజించినప్పుడు రాగి పాత్రలో గంగాజలాన్ని ఉంచాలి. ఆ తర్వాత ఇంటి నాలుగు మూలల్లో చల్లడం శుభం అని వాస్తు నిపుణులు చెబుతున్నారు. ఇంటి నిర్మాణ లోపాలు ఆర్థిక సమస్యలకు కారణమవుతాయి. ముఖ్యంగా మరుగుదొడ్డి తగినచోట లేకపోతే సమస్యలు ఎదురవుతాయి. ఇంటి ప్రధాన ద్వారం పైన మరుగుదొడ్డి నిర్మించకూడదు. హిందూ సంప్రదాయం ప్రకారం చీపురును లక్ష్మీదేవిగా భావిస్తారు. దీన్ని ఎప్పుడూ ఆగ్నేయ దిశలో ఉంచకూడదు. అలాగే చెత్త బుట్ట కూడా ఇంటి దక్షిణ-తూర్పు మూలలో పెట్టడం మంచి ఫలితాలను ఇవ్వదు. ఇంటి ఆగ్నేయ దిశలో ఎరుపు రంగు పువ్వుల మొక్కలు నాటడం వల్ల అప్పుల బాధలు తగ్గుతాయని వాస్తు నిపుణులు సూచిస్తున్నారు. ముఖ్యంగా మందారం, గులాబి మొక్కలను పెంచడం శుభప్రదంగా ఉంటుంది. ఇంటి నైరుతి దిశలో శ్రీమహావిష్ణువు చిత్రం ఉండాలి. లక్ష్మీదేవి ఆయన పాదాల వద్ద కూర్చుని ఉన్న చిత్రాన్ని పెట్టడం మరింత శుభప్రదంగా ఉంటుంది. వంటగది ఎప్పుడూ శుభ్రంగా ఉండాలి. ముఖ్యంగా ఇది అగ్ని మూలం కాబట్టి దాన్ని దక్షిణ-తూర్పు మూలలో ఏర్పాటు చేయడం వల్ల వ్యాపార లాభాలు, ధన ప్రవాహం పెరుగుతాయని నమ్ముతారు. పూజ గదిలో శివుడిని కుటుంబ సమేతంగా చూపించే ఫోటో ఉంచడం ద్వారా కుటుంబంలో కలహాలు తగ్గి, ఆర్థికంగా పురోగతి సాధించవచ్చని వాస్తు శాస్త్ర నిపుణులు చెబుతున్నారు. ఈ చిన్న చిన్న మార్పులు ఇంట్లో అమలు చేసేశుభ శక్తులు పెరిగి ఆర్థిక సమస్యలు తొలగిపోతాయని నమ్ముతారు.

## కీళ్ల నొప్పుల సమస్యలు ఉన్నాయా...?



కొన్నిసార్లు అకారణంగా కండరాల నొప్పి, నుదుటి మీద విపరీతంగా చెమట పట్టడం, జుట్టు విపరీతంగా రాలడం వంటి సమస్యలు వేధిస్తుంటాయి. ఇలా ఎందుకు జరుగుతుందో తెలియక తికమక పడిపోతుంటారు. నిజానికి ఈ సమస్యలు ఒంట్లో ముఖ్యమైన విటమిన్లు లోపించడం వల్ల జరుగుతుందని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.. శరీరానికి విటమిన్ డి చాలా ముఖ్యం. అయితే కొందరిలో ఈ విటమిన్ వివిధ కారణాల వల్ల లోపిస్తుంది. విటమిన్ డి లోపం వల్ల గుండె సమస్యలు వస్తాయి. శరీరంలోని అన్ని అవయవాలు సక్రమంగా పనిచేయడానికి రోజుకు 20-40 ఎన్గ్రా/ఎంశ్రీ విటమిన్ ఞ అవసరం. దీని కంటే తక్కువ మొత్తం ఉంటే అది శరీరంలోని వివిధ అవయవాల పనితీరుకు అంతరాయం కలిగిస్తుంది. శరీరంలో విటమిన్ డి లోపిస్తు పలు లక్షణాల ద్వారా పసిగట్టవచ్చు. దీన్ని సకాలంలో అర్థం చేసుకుని, జాగ్రత్తగా ఉండటం ముఖ్యం. లేదంటే పెద్ద పెద్ద సమస్యలు దాడిచేస్తాయి. కండరాల నొప్పి విటమిన్ డి లోపం వల్ల తలెత్తుతుంది. చాలా మంది దీనిని అలసిపోయినట్లుగా భావించి నిర్లక్ష్యం చేస్తారు. ఒక్కోసారి అది కాకపోవచ్చు. తగినంత విశ్రాంతి తీసుకున్న తర్వాత కూడా ఈ సమస్య తగ్గకపోతే, వెంటనే జాగ్రత్తగా ఉండాలన్నమాట. వేసవిలో చెమట పట్టడం అసాధారణం కాదు. కానీ ఇతర సమయాల్లో కూడా మీ నుదిటిపై ఊహించని విధంగా చెమటలు పడటం జరిగితే మాత్రం అలర్ట్ అవ్వాల్సిందే. ఈ విటమిన్ సెరోటోనిన్ హార్మోన్ ఉత్పత్తికి, మెదడు సరైన పనితీరుకు చాలా అవసరం. ఈ హార్మోన్ మానసిక స్థితిని నియంత్రించడంలో సహాయపడుతుంది. విటమిన్ డి సరిపడా లేకపోవడం వల్ల మానసిక స్థితిలో మార్పులు, ఆందోళన, నిరాశ కూడా సంభవించవచ్చు. విటమిన్ డి సూర్యకాంతి నుండి లభిస్తుందని దాదాపు అందరికీ తెలుసు. రోజుకు 15-30 నిమిషాలు ఎండలో గడపడానికి ప్రయత్నించాలి. ఉదయం 7-10 గంటల మధ్య వచ్చే సూర్యరశ్మి ఇంకా మంచిది. అలాగే ఆహారంలో తగినంత మొత్తంలో విటమిన్ డి ఉన్న ఆహారాలను తీసుకోవాలి. అంటే చేపలు, పుట్టగొడుగులు, పాల ఉత్పత్తులు, గుడ్డు సొనలు, ధాన్యపు ఆహారాలు వంటివి. సమస్య సహజంగా పరిష్కారం కాకపోతే, తప్పకుండా వైద్యుడిని సంప్రదించాలి.

## ఐరన్ పాత్రల్లో వంట చేస్తున్నారా..?



ఐరన్ పాత్రలు వాడటం ఆరోగ్యపరంగా చాలా ప్రయోజనకరం. ఐరన్ లోపం ఉన్నవారికి ఇవి మంచి ప్రత్యామ్నాయంగా ఉంటాయి. ఐరన్ పాత్రల్లో వండిన ఆహారం శరీరానికి అవసరమైన ఐరన్ అందించడంతో పాటు హీమోగ్లోబిన్ స్థాయిని పెంచే అవకాశం ఉంటుంది. అయితే అన్ని రకాల ఆహార పదార్థాలను ఐరన్ పాత్రల్లో వండకూడదు. కొన్ని పదార్థాలు ఐరన్‌తో ప్రతిచర్యకు లోనై ఆహార రుచి, పోషకాలను మార్చే ప్రమాదం ఉంది. ప్రస్తుత రోజుల్లో అనేక మంది నాన్-స్టిక్ పాత్రలను అధికంగా ఉపయోగిస్తున్నారు. కానీ నాన్-స్టిక్ పాత్రల్లో వంట చేయడం వల్ల కొన్ని ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. దీర్ఘకాలంగా నాన్-స్టిక్ పాత్రలు వాడడం శరీరానికి హానికరం అని నిపుణులు చెబుతున్నారు. అందుకే ఆరోగ్యకరమైన జీవనశైలిని అనుసరించాలనుకునే వారు మట్టి పాత్రలు, ఐరన్ పాత్రలు వంటివాటిని ఎక్కువగా ఉపయోగిస్తున్నారు. కానీ ఐరన్ పాత్రలు వాడేటప్పుడు కొన్ని జాగ్రత్తలు పాటించాలి. ముఖ్యంగా కొన్ని రకాల ఆహారాలను ఐరన్ పాత్రల్లో వండకూడదు. అవి ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం. గుడ్లు ఐరన్ పాత్రల్లో వండినప్పుడు అవి పాత్రకు అతుక్కుపోతాయి. ఇది శుభ్రం చేయడానికి కష్టం అవ్వటమే కాకుండా వంటకం తినడానికి కూడా ఇబ్బంది కలిగించవచ్చు. కాబట్టి గుడ్లను ఐరన్ పాత్రల్లో వండకూడదు. టమాటా సహజంగా ఆమ్లతత్వం ఎక్కువగా కలిగి ఉంటుంది. ఐరన్ పాత్రల్లో ఎక్కువగా టమాటా వండితే ఇది ఐరన్‌తో ప్రతిచర్యకి లోనై ఆహారం రుచి మారిపోవచ్చు. అంతేకాదు కొన్ని ఆరోగ్య సమస్యలు కూడా తలెత్తే అవకాశం ఉంటుంది. ముఖ్యంగా అధిక ఐరన్ శాతం శరీరంలో నిల్వ ఉండి ఆరోగ్య సమస్యలకు దారి తీస్తుంది. పన్నీర్, పెరుగు, ఇతర పాల ఉత్పత్తులను ఐరన్ పాత్రల్లో వండకూడదు. ఇవి ఐరన్‌తో కలిసినప్పుడు రుచి పూర్తిగా మారిపోతుంది. అంతేకాదు పాల ఉత్పత్తులు ఐరన్ పాత్రల్లో వండినప్పుడు అవి రంగు మారి చూడడానికి బాగుండవు. చేపలు చాలా మెత్తగా ఉండటం వల్ల ఐరన్ పాత్రల్లో వండినప్పుడు అవి విరిగిపోవచ్చు. అలాగే ఐరన్ పాత్రలు వేడెక్కినప్పుడు చేపలలోని ప్రొటీన్ మార్పులకు లోనై వాటి రుచి, ఆకృతిని మార్చివేయవచ్చు.

## గోంగూర పచ్చడి పెడితే తిన్నవాళ్లందరూ ఫిదా అవ్వాల్సిందే..!



గోంగూర అంటేనే తెలుగువారికి నోరూరిపోతుంది. పచ్చడి, కూర, తొక్కు నాన్‌వెజ్ వంటకాలు ఇలా గోంగూరతో ఏది చేసినా అద్భుతంగా ఉంటుంది. అందుకే చాలా మంది దీనిని ఆహారంలో భాగంగా చేసుకుంటారు. గోంగూరతో రకరకాల వంటలు చేసినా అందరికీ ఇష్టమైనది మాత్రం గోంగూర పచ్చడి. గోంగూర పచ్చడి రుచిని మరింత పెంచేందుకు ఇప్పుడు పండుమిర్చితో పచ్చడి ఎలా చేయాలో చూద్దాం. మార్కెట్లో పండుమిర్చి దొరుకుతున్నాయి. కాబట్టి ఈ పచ్చడి పెట్టుకుంటే రుచి అదిరిపోతుంది. నేను చెప్పే కొలతలతో చేస్తే సంవత్సరం పాటు నిల్వ ఉంటుంది. ఈ పచ్చడికి కావలసిన పదార్థాలు, తయారీ విధానం అన్నింటి గురించి ఇప్పుడు వివరంగా తెలుసుకుందాం.కావాల్సిన పదార్థాలు: పావు కేజీ పండు మిరపకాయలు, 400 గ్రాముల గోంగూర ఆకులు, 1 టేబుల్ స్పూన్ మెంతులు, 1 టీ స్పూన్ జీలకర్ర, పావు కప్పు ఆయిల్, 20 గ్రాముల చింతపండు, 75 గ్రాముల ఉప్పు, అర టీ స్పూన్ పసుపు, పావు కప్పు వెల్లుల్లి రెబ్బలు. తాలింపు కోసం కూడా కొన్నింటిని తీసి ముందే పక్కకు పెట్టుకోవాలి. అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం. 6 టేబుల్? స్పూన్ల ఆయిల్, 1 టీ స్పూన్? ఆవాలు, 1 టీ స్పూన్? జీలకర్ర, 1 టీ స్పూన్? మినపప్పు, 1 టీ స్పూన్? పచ్చి శనగపప్పు, 3 ఎండు మిర్చి, 4 దంచిన వెల్లుల్లి రెబ్బలు, 2 రెమ్మలు కరివేపాకు, చిటికెడు ఇంగువ. చెప్పినవన్నీ కూడా జాగ్రత్తగా పక్కకు పెట్టేసుకోండి. పక్కకు పెట్టుకోకుండా డైరక్ట్ వంట స్టార్ట్ చేస్తే గందరగోళంగా ఉంటుంది. అందుకే ముందే ఇలా చేసుకోవడం వల్ల చాలా రిలాక్స్ డ్ గా చేసుకోవచ్చు. పచ్చడి కూడా మంచి టేస్ట్ తో వస్తుంది.తయారీ విధానం: ముందుగా పండు మిరపకాయలను శుభ్రంగా కడిగి, తడి లేకుండా పొడి క్లాత్?తో తుడుచుకోవాలి. తర్వాత తొడిమలు తీసేసి చిన్న చిన్న ముక్కలుగా కట్? చేసుకోవాలి. చింతపండులో కూడా గింజలు, పీచు లేకుండా శుభ్రంగా తీసేసి పక్కన పెట్టాలి. గోంగూరను కాడలు లేకుండా కేవలం ఆకులు మాత్రమే తీసుకుని శుభ్రంగా కడగాలి. ఆ తర్వాత ఓ మెత్తటి క్లాత్? మీద వేసి ఫ్యాన్? గాలికి రాత్రి మొత్తం ఆరబెట్టుకోవాలి. గోంగూర, పండు మిర్చిలో కొంచెం తేమ ఉన్నా పచ్చడి ఎక్కువ రోజుల నిల్వ ఉండదు. ఈ విషయం గుర్తుంచుకుని వాటిలో తేమ లేకుండా చూసుకోవాలి.స్టవ్ ఆన్ చేసి పాన్ పెట్టి మెంతులు వేసి దోరగా వేయించుకోవాలి. మెంతులు వేగుతున్నప్పుడు జీలకర్ర వేసి మరోసారి వేయించుకుని స్టవ్ ఆఫ్ చేసి పక్కన పెట్టాలి. పూర్తిగా చల్లారిన తర్వాత మిక్సీజార్‌లోకి వేసుకుని మెత్తని పొడి చేసి పక్కన ఉంచాలి. మరోసారి స్టవ్ ఆన్ చేసి పాన్ పెట్టి నూనె పోసుకోవాలి. నూనె కాగిన తర్వాత చింతపండు, గోంగూర ఆకులు వేసి కలుపుతూ తేమ లేకుండా మగ్గించుకోవాలి. నూనెలో గోంగూర బాగా మగ్గిన తర్వాత స్టవ్ ఆఫ్ చేసి పూర్తిగా చల్లార్చుకోవాలి. మిక్సీజార్ లోకి కట్ చేసిన పండుమిర్చి ముక్కలు, ఉప్పు, పసుపు, వెల్లుల్లి రెబ్బలు వేసి కచ్చాపచ్చాగా గ్రైండ్ చేసుకోవాలి. ఆ తర్వాత వేయించిన మెంతులు జీలకర్ర పొడి, పూర్తిగా చల్లారిన గోంగూర వేసి మరోసారి గ్రైండ్ చేసుకోవాలి. ఇలా గ్రైండ్ చేసుకున్న గోంగూర పచ్చడిని గాజు జార్‌లో పెట్టి ఫ్రిజ్‌లో స్టోర్ చేసుకుంటే సంవత్సరం వరకు నిల్వ ఉంటుంది. ఈ పచ్చడి ఎప్పుడు కావాలనుకుంటే అప్పుడు కొద్దిగా తాలింపు పెట్టుకోవచ్చు. లేదంటే పచ్చడి మొత్తాన్ని ఒకేసారి తాలింపు పెట్టుకున్నా నిల్వ ఉంటుంది. తాలింపు కోసం స్టవ్ ఆన్ చేసి పాన్ పెట్టి నూనె పోసుకోవాలి. నూనె కాగిన తర్వాత ఆవాలు, జీలకర్ర, మినపప్పు, పచ్చి శనగపప్పు వేసి ఫ్రై చేసుకోవాలి. ఆ తర్వాత ఎండుమిర్చి, దంచిన వెల్లుల్లి రెబ్బలు, కరివేపాకు వేసి మరోసారి ఫ్రై చేయాలి. చివరగా ఇంగువ వేసి కలిపి స్టవ్ ఆఫ్ చేయాలి. ఇందులోకి గోంగూర పచ్చడిని వేసి కలిపి పూర్తిగా చల్లారిన తర్వాత స్టోర్ చేసుకుంటే అద్భుతంగా ఉండే గోంగూర పండుమిర్చి పచ్చడి రెడీ. వేడి వేడి అన్నంలో నెయ్యితో ఈ పచ్చడిని తింటే అమృతమే. మీరూ ఓ సారి ట్రై చేయండి.

# 19 రోజులపాటు ఫ్యాన్స్‌కు పండగే



ఛాంపియన్స్ ట్రోఫీ 8 సంవత్సరాల తర్వాత తిరిగి రాబోతోంది. 8 జట్ల మధ్య జరిగే ఈ టోర్నమెంట్ నేటినుంచి అంటే ఫిబ్రవరి 19 నుంచి ప్రారంభమవుతుంది. ఈ టోర్నమెంట్ 19 రోజుల పాటు కొనసాగుతుంది. ఇక్కడ ప్రపంచ వ్యాప్తంగా అభిమానులు ఎదరుచూసేది భారత్ వర్సెస్ పాకిస్తాన్ మ్యాచ్ కోసమే అనడంలో ఎలాంటి సందేహం లేదు. ఈ మ్యాచ్‌తోపాటు మరో 15 ఉత్కంఠ మ్యాచ్‌లను చూసే అవకాశం ఉంది. 2025 ఛాంపియన్స్ ట్రోఫీ ఫిబ్రవరి 19 నుంచి ప్రారంభం కానుంది. ఈ క్రికెట్ టోర్నమెంట్ 8 సంవత్సరాల తర్వాత తిరిగి రాబోతోంది. ఈ టోర్నమెంట్ చివరిసారిగా 2017 లో జరిగింది. ఇంగ్లాండ్ ఆతిథ్యమిచ్చిన ఈ టోర్నమెంట్ టైటిల్‌ను పాకిస్తాన్ గెలుచుకుంది. ఇప్పుడు దాదాపు 8 సంవత్సరాల తర్వాత, ఛాంపియన్స్ ట్రోఫీ పాకిస్తాన్ ఆతిథ్యంలో జరగనుంది. కానీ, ఈసారి ఈ టోర్నమెంట్ హైబ్రిడ్ మోడల్‌లో జరుగుతుంది. నిజానికి, బీసీసీఐ టీం ఇండియాను పాకిస్థాన్‌కు పంపలేదు. ఇటువంటి పరిస్థితిలో టీం ఇండియా తన అన్ని మ్యాచ్‌లను దుబాయ్‌లో ఆడుతుంది. ఇది కాకుండా, మిగిలిన జట్ల మ్యాచ్‌లు పాకిస్తాన్‌లో ఆడనున్నాయి. 2025 ఛాంపియన్స్ ట్రోఫీలో 8 జట్లు ఆడతాయి. వీటిలో భారతదేశం, పాకిస్తాన్, న్యూజిలాండ్, దక్షిణాఫ్రికా, ఆస్ట్రేలియా, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్తాన్, ఇంగ్లాండ్ జట్లు ఉన్నాయి. ఈ 8 జట్లను 2 గ్రూపులుగా విభజించారు. గ్రూప్ ఎలో భారతదేశం, పాకిస్తాన్, బంగ్లాదేశ్, న్యూజిలాండ్ జట్లు ఉన్నాయి. కాగా, గ్రూప్ బిలో ఆఫ్ఘనిస్తాన్, ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్, దక్షిణాఫ్రికా జట్లు ఉన్నాయి. గ్రూప్ దశలో అన్ని జట్లు తమ గ్రూప్‌లోని జట్లతో ఒకసారి తలపడతాయి. ఆ తర్వాత రెండు గ్రూపుల నుంచి తలో 2 జట్లు సెమీ-ఫైనల్స్‌కు అర్హత సాధిస్తాయి. 2025 ఛాంపియన్స్ ట్రోఫీ సమయంలో, మొత్తం 4 స్టేడియాలలో మ్యాచ్‌లు జరుగుతాయి. ఇందులో పాకిస్తాన్ నుంచి 3 స్టేడియంలు, దుబాయ్ నుంచి 1 స్టేడియాన్ని ఎంపిక చేశారు. పాకిస్తాన్‌లో, కరాచీలోని నేషనల్ స్టేడియం, లాహోర్‌లోని గడాఫీ స్టేడియం, రావల్పిండిలోని రావల్పిండి క్రికెట్ స్టేడియంలో మ్యాచ్‌లు జరుగుతాయి. దుబాయ్‌లో, టీం ఇండియా తన అన్ని మ్యాచ్‌లను దుబాయ్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో ఆడుతుంది. ఈ టోర్నమెంట్‌లో అన్ని మ్యాచ్‌లు భారత కాలమానం ప్రకారం మధ్యాహ్నం 2:30 గంటలకు ప్రారంభమవుతాయి. టాస్ మధ్యాహ్నం 2 గంటలకు జరుగుతుంది.

# దుబాయ్‌లో రో'హిట్' బీభత్సం



ఛాంపియన్స్ ట్రోఫీ 2025 ఫిబ్రవరి 19 నుంచి ప్రారంభం కానుంది. ఈ టోర్నమెంట్‌లో టీం ఇండియా ఫిబ్రవరి 20న తన తొలి మ్యాచ్ ఆడనుంది. అయితే, టీం ఇండియా ప్రతి మ్యాచ్ దుబాయ్‌లో జరుగుతుంది. అంతకు ముందు రోహిత్ శర్మ అభిమానులకు ఓ గుడ్ న్యూస్ వచ్చింది. ఈ న్యూస్ వింటే కచ్చితంగా రోహిత్ అభిమానులు ఎగిరి గంతేస్తారనడంలో ఎలాంటి సందేహం లేదు. క్రికెట్ ప్రపంచంలో రోహిత్ శర్మ హిట్ మ్యాన్‌గా పేరుగాంచాడు. ప్రతి ఫార్మాట్‌లో సిక్సర్లు కొట్టడంలో అతనికి పేరుంది. మైదానం ఏదైనా, బౌలర్ ఎవరైనా సరే, రోహిత్‌కు పట్టింపు లేదు. చెత్త బంతిని చూసిన వెంటనే, అతను దానిని బౌండరీ లైన్ దాటిస్తాడు. ఇప్పుడు రోహిత్ శర్మ ఛాంపియన్స్ ట్రోఫీలో కనిపిస్తున్నాడు. కానీ, అక్కడ భారత కెప్టెన్ హిట్‌మ్యాన్‌గా కాకుండా దుబాయ్ డాన్‌గా మైదానంలోకి ప్రవేశించేందుకు సిద్ధంగా ఉన్నాడు. ఇప్పుడు హిట్‌మ్యాన్‌ను దుబాయ్ డాన్ అని ఎందుకు పిలుస్తారోనని ఆలోచిస్తున్నారా? రోహిత్ శర్మను దుబాయ్ డాన్ అని పిలవడానికి అతిపెద్ద కారణం అతని బలమైన ఆటతీరు. దుబాయ్ మైదానంలో రోహిత్ శర్మ ఆధిపత్యం చెలాయిస్తున్నాడు. రోహిత్ బ్యాట్ దుబాయ్‌లో చాలా బాగా పనిచేస్తుంది. రోహిత్ గణాంకాలను చూస్తే ఆశ్చర్యపోతారు. దుబాయ్ ఇంటర్నేషనల్ స్టేడియంలో రోహిత్ శర్మ 105.66 సగటుతో 317 పరుగులు చేశాడు. ఈ మైదానంలో అతని బ్యాట్ 25 ఫోర్లు, 13 సిక్సర్లు కొట్టింది. రోహిత్ స్ట్రైక్ రేట్ కూడా 90 కంటే ఎక్కువ. అతను దుబాయ్‌లో ఒక సెంచరీ, రెండు అర్ధ సెంచరీలు సాధించాడు. దుబాయ్ పిచ్‌పై రోహిత్ గత 4 ఇన్నింగ్స్‌లలో 3 ఇన్నింగ్స్‌లలో యాభైకి పైగా సగటుతో పరుగులు చేశాడు. గొప్ప విషయం ఏమిటంటే ఈ ఆటగాడు ఆసియా కప్‌లోనే పాకిస్థాన్‌పై 111 పరుగుల అజేయ ఇన్నింగ్స్ ఆడాడు. రోహిత్ తన ఇన్నింగ్స్‌లో 4 సిక్సర్లు, 7 ఫోర్లు కొట్టాడు. ఈ మ్యాచ్‌లో టీం ఇండియా 9 వికెట్ల తేడాతో విజయం సాధించింది. రోహిత్‌తో పాటు శిఖర్ ధావన్ కూడా సెంచరీ సాధించాడు. దుబాయ్ పిచ్‌పై రోహిత్ బ్యాట్ పరుగుల వర్షం కురిపిస్తుందని స్పష్టంగా తెలుస్తుంది. ఛాంపియన్స్ ట్రోఫీలో ప్రత్యర్థి బౌలర్లకు ఇది అస్సలు శుభవార్త కాదు.

# అతను లేకపోవడం లోటే



ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ బుధవారం నుంచి ప్రారంభం కానుంది. ఈ టోర్నమెంట్‌లో భారత్ తొలి మ్యాచ్‌లో బంగ్లాదేశ్‌తో తలపడనుంది. అయితే ఈ టోర్నమెంట్‌లో భారత పేస్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా అందుబాటు లేకపోవడం జట్టుకు తీరని లోటే అని శిఖర్ ధవన్ అభిప్రాయపడ్డారు. గాయం కారణంగా బుమ్రా ఈ టోర్నమెంట్‌కి దూరమైన విషయం తెలిసిందే. అయితే బుమ్రా జట్టులో లేకపోయినా.. భారత్ జట్టు పటిష్టంగానే ఉందని.. ఈసారి ఫేవరేట్ అని ధవన్ పేర్కొన్నారు. 'బుమ్రా లేని లోటును భర్తీ చేయడం కష్టం. నా దృష్టిలో అతను ప్రపంచంలో అత్యుత్తమ బౌలర్. ఎలాంటి క్లిష్ట పరిస్థితుల్లో అయినా.. ప్రశాంతంగా ఉండే వ్యక్తి. ఐసీసీ టోర్నమెంట్‌లో అలా ఉండటం చాలా అవసరం. కానీ, ఇటీవలి ఫామ్ ప్రకారం ఈ టోర్నమెంట్‌లో భారత్‌యే ఫేవరేట్. ఓ వైపు అనుభవం కలిగిన ఆటగాళ్లు, మరోవైపు యువకులతో జట్టు పటిష్టంగా ఉంది. శుభ్‌మాన్ గిల్ రాణిస్తుండగా.. రోహిత్ శర్మ తిరిగి ఫామ్‌లోకి వచ్చాడు. ఏలాగూ విరాట్ కోహ్లీ ఉండనే ఉన్నాడు. కాబట్టి ఈ టోర్మమెంట్ టైటిల్‌ని అందుకొనే సత్తా భారత్‌కి ఉంది' అని ధవన్ అన్నారు.

# ఫేవరేట్‌గా బరిలోకి టీమిండియా



మినీ ప్రపంచకప్.. ఐసీసీ మెగా చాంపియన్ టోర్నీకి వేళయింది. మరికొన్ని గంటల్లో నువ్వా నేనా అనే రేంజ్‌లో మ్యాచ్ ఆరంభంకాబోతోంది. దుమ్ము దులిపేదెవరు.. దంచికొట్టేదెవరు.. ఫైనల్‌గా టోర్నీలో మీసం మెలేసేదెవరు? చాలా గ్యాప్ తర్వాత జరుగుతున్న ఈ ఎడిషన్‌పై ఎన్నో అంచనాలు ఉన్నాయి. ప్రతిష్టాత్మక టోర్నీ మ్యాచ్‌లు చూసేందుకు అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఎనిమిదేళ్ల గ్యాప్ తర్వాత అభిమానుల ముందుకొస్తోంది ప్రతిష్టాత్మక ఐసీసీ చాంపియన్ ట్రోఫీ. ఇవాల్టి నుంచి జరిగే ట్రోఫీలో టీమిండియా ఫేవరేట్‌గా బరిలోకి దిగుతోంది. 12ఏళ్ల కిందట మెగా టోర్నీలో విజేతగా నిలిచింది భారత్. ఇప్పుడు మరోసారి టైటిల్ గెలవడమే టార్గెట్‌గా పెట్టుకుంది. అయితే అరబ్ గడ్డపై టీమిండియా అన్ని విభాగాల్లో సత్తా చాటాల్సిన అవసరం ఉంది. రోహిత్, కోహ్లీ, గిల్, శ్రేయస్, పాండ్యా, అక్షర్ పటేల్, జడేజాలతో బ్యాటింగ్ బలంగా కనిపిస్తోంది. కుల్దీప్, వరుణ్ చక్రవర్తి, వాషింగ్టన్ సుందర్‌ల రూపంలో నాణ్యమైన స్పిన్నర్లు ఉన్నారు. దుబాయ్ వికెట్లు స్పిన్‌కి అనుకూలిస్తే వీళ్లకు తిరుగుండదు. బ్యాటింగ్, స్పిన్ బాగానే ఉన్నా.. పేస్ బౌలింగ్‌లోనే ఇబ్బందులు కనిపిస్తున్నాయి. ముఖ్యంగా స్టార్ పేసర్ బుమ్రా లేకపోవడం టీమ్‌కి అతిపెద్ద లోటుగా కనిపిస్తోంది. షమీ, హర్షిత్ ఎలా రాణిస్తారన్నది కీలకంగా మారింది. పాక్ ఆతిథ్యం ఇస్తున్న ఈ టోర్నీలో విజేతగా నిలవాలని అన్ని జట్లు పట్టుదలగా ఉన్నాయి. అయితే కరాచీ స్టేడియంపై భారత జెండా లేకుండానే ప్రారంభ వేడుకలకి సిద్ధమైంది పాక్. ట్రోఫీలో ఆడే అన్ని దేశాల జాతీయ పతాకాలు స్టేడియంలో ఎగరవేయడం ఆనవాయితీ. భారత్ మినహా మిగతా దేశాల జెండాలు కనిపించాయి. ఈ పరిణామంపై పెద్ద ఎత్తున విమర్శలొచ్చాయి. మరోవైపు సొంత దేశంలో టోర్నీ జరుగుతుండటంతో కప్పు కొట్టేయాలని పాక్ ఉవ్విళ్లూరుతోంది. ఇందులో తప్పేం లేకపోయినా.. పాక్ ప్రధాని షరీఫ్ భారత్‌ను లక్ష్యంగా చేసుకుని కామెంట్లు చేయడం వివాదాస్పదంగా మారింది. చాంపియన్ ట్రోఫిని సొంతం చేసుకుంటే సరిపోదని.. చిరకాల ప్రత్యర్థి టీమిండియాను ఓడించాలన్నారు. ఇంత ఓవరాక్షన్ అవసరమా అంటూ దాయాదికి ఇచ్చిపడేశారు నెటిజన్స్. 2021 టీ20 వరల్డ్ కప్‌లో ఓటమి మినహా.. ఐసీసీ టోర్నీలో ఆడిన ప్రతీసారి టీమిండియానే గెలిచిందని గుర్తు చేస్తున్నారు. ఇక బంగ్లా కూడా కాస్త ఓవర్‌గానే రియాక్ట్ అయింది. పసి కూనలం అని లైట్ తీసుకోకండి.. ఈసారి కప్పు మాదేనని గొప్పలకు పోయింది. ఈ స్టేట్‌మెంట్‌పైనా సెటైర్ల వర్షం కురిసింది. ఇప్పటిదాకా చాంపియన్ ట్రోపి 8సార్లు జరిగింది. ఇది తొమ్మిదో ఎడిషన్. భారత్, ఆసీస్ టీమ్‌లు చెరో రెండుసార్లు టోర్నీ విజేతలుగా నిలిచాయి. ట్రోఫీ ప్రైజ్‌మనీ భారీగా పెంచింది ఐసీసీ. 2017లో చివరిసారిగా టోర్నీ జరిగినప్పటితో పోలిస్తే 53శాతం పెంచింది. దాదాపు 60కోట్ల ప్రైజ్‌మనీ అన్ని టీమ్‌లకు పంచనుంది. విన్నర్‌కి 20.8 కోట్లు.. రన్నరప్‌కి 10.4%ా% సెమీ ఫైనలిస్ట్‌కి 5.2కోట్లు అందించనుంది. అలాగే చివరి ప్లేస్‌లో నిలిచిన టీమ్‌కి కూడా 1.22 కోట్లు ఇవ్వనుంది.

# నలుగురు ఆల్‌రౌండర్లతో టీమిండియా



9వ ఛాంపియన్స్ ట్రోఫీ పాకిస్తాన్ వేదికగా 19నుంచి ప్రారంభం కానుంది. పాకిస్తాన్‌లోని కరాచీ, లాహోర్, రావల్పిండి వేదికలుగా మ్యాచ్‌లు జరగనుండగా.. భారత్ ఆడే మ్యాచ్‌లన్నీ దుబారు వేదికగా జరగనున్నాయి. ఐసిసి టాప్-8 జట్ల మధ్య జరిగే ఈ సంగ్రామంలో టీమిండియా ఫేవరెట్‌గా బరిలోకి దిగుతోంది. గత ఏడాది వెస్టిండీస్-అమెరికా వేదికగా జరిగిన టి20 ప్రపంచకప్‌ను చేజిక్కించుకున్న టీమిండియా.. ఈ ఛాంపియన్స్ ట్రోఫీలోనూ అదే ఉత్సాహంగా బరిలోకి దిగుతోంది. గత టి20 ప్రపంచకప్ తర్వాత కోచ్ రాహుల్ ద్రావిడ్‌కి తోడు ఆ ఫార్మాట్ నుంచి కోహ్లి, రోహిత్ వైదొలిగారు. అనంతరం గౌతమ్ గంభీర్ హెడ్ కోచ్‌గా బాధ్యతలు స్వీకరించాడు. సుదీర్ఘకాలంగా వన్డేల్లో కొనసాగుతున్న కోహ్లి, రోహిత్‌లకు ఇదే చివరి ఛాంపియన్స్ కానున్న దృష్ట్యా టైటిల్ సాధిస్తే ఈ ఫార్మాట్‌కు గుడ్‌బై చెబుతారని అభిమానులు ఆకాంక్షిస్తున్నారు. ఇక గౌతమ్ గంభీర్ కోచ్‌గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత భారతజట్టు ఒక్క ఐసిసి ట్రోఫీని ముద్దాడలేదు. ఐసిసి టాప్-8 ర్యాంక్ జట్ల మధ్య జరిగే ఛాంపియన్స్ ట్రోఫీలో ఆడే జట్లను రెండు గ్రూప్‌లుగా విభజించారు. గ్రూప్-ఎలో భారత్, పాకిస్తాన్, బంగ్లాదేశ్, న్యూజిలాండ్%ా% గ్రూప్-బిలో ఆస్ట్రేలియా, ఇంగ్లండ్, దక్షిణాఫ్రికా, ఆఫ్ఘనిస్తాన్ జట్లు ఉన్నాయి. గ్రూప్‌లో ప్రతి జట్టు మిగిలిన జట్లతో ఒక్కో మ్యాచ్‌లో తలపడిన తర్వాత టాప్-2లో ఉన్న రెండు జట్లు మాత్రమే సెమీస్‌కు చేరనున్న దృష్ట్యా ప్రతి మ్యాచ్ కీలకం కానుంది.

# అదొక పీడకల అంటూ ఎమోషనల్ కామెంట్స్

2009 లాహోర్ ఉగ్రదాడి పాకిస్తాన్ క్రికెట్‌ను తీవ్రంగా ప్రభావితం చేసింది. ఈ సంఘటన తర్వాత అంతర్జాతీయ జట్లు అక్కడ ఆడేందుకు సంకోచించాయి, దాంతో పాకిస్తాన్ హోమ్ మ్యాచ్‌లు ఖూజులో నిర్వహించాల్సి వచ్చింది. కానీ, 2019 తర్వాత దశల వారీగా అంతర్జాతీయ క్రికెట్ పాకిస్తాన్‌లో తిరిగి ప్రారంభమైంది. 2025 ఛాంపియన్స్ ట్రోఫీ విజయవంతంగా నిర్వహించడం ద్వారా, పాకిస్తాన్ భద్రతా ప్రమాణాలను ప్రపంచానికి నిరూపించుకోవాలని ప్రయత్నిస్తోంది. 2025 ఛాంపియన్స్ ట్రోఫీని విజయవంతంగా నిర్వహించేందుకు పాకిస్తాన్ సిద్ధమవుతోంది. 1996లో వన్డే వరల్డ్ కప్‌కు ఆతిథ్యం ఇచ్చిన తర్వాత, పాకిస్తాన్ ఇలాంటి ప్రతిష్టాత్మక ఐసిసి ఈవెంట్‌ను నిర్వహించడం ఇదే మొదటిసారి. అయితే, ఈ టోర్నమెంట్ కేవలం క్రికెట్ పరంగా మాత్రమే కాకుండా, పాకిస్తాన్ క్రికెట్ భద్రతపరంగా ప్రపంచవ్యాప్తంగా విశ్వాసాన్ని పెంచుకోవడానికి కూడా ఒక పెద్ద అవకాశం. ఈ నేపథ్యంలో, 2009లో లాహోర్‌లో జరిగిన శ్రీలంక జట్టుపై ఉగ్రదాడి మరలా చర్చనీయాంశమైంది. అప్పట్లో పాకిస్తాన్‌లోని క్రికెట్ వాతావరణాన్ని పూర్తిగా మార్చేసిన ఆ సంఘటనను తాజాగా పాకిస్తాన్ మాజీ కెప్టెన్ ఇంజమామ్-ఉల్-హక్ మరోసారి గుర్తు చేసుకున్నారు. 2009 మార్చి 3న, లాహోర్‌లో శ్రీలంక జట్టు బస్సుపై 12 మంది తీవ్రవాదులు మెరుపుదాడి జరిపారు. గడాఫీ స్టేడియం సమీపంలోని లిబర్టీ ట్రాఫిక్ సిగ్నల్ వద్ద జరిగిన ఈ దాడిలో అసాల్ట్ రైఫిళ్లు, గ్రెనేడ్‌లు, రాకెట్ లాంచర్లతో తీవ్రవాదులు దాడికి పాల్పడ్డారు. ఈ ఘాతుక ఘటనలో ఆరుగురు పోలీసులు, డ్రైవర్ సహా ఎనిమిది మంది మరణించగా, శ్రీలంక ఆటగాళ్లు కుమార సంగక్కర, అజంతా మెండిస్, తిలన్ సమరవీర, తరంగ పరణవితన, సురంగ లక్మల్, తిలిన తుషార గాయపడ్డారు. ఈ దాడి తర్వాత పాకిస్తాన్‌లో అంతర్జాతీయ క్రికెట్ పూర్తిగా ఆగిపోయింది. జట్లు భద్రతా కారణాల వల్ల పాకిస్తాన్ పర్యటనలకు రావడానికి వెనుకాడాయి. దీంతో, పాకిస్తాన్ జట్టు తమ హోమ్ సిరీస్‌లను యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లో ఆడాల్సి వచ్చింది.పాకిస్తాన్ ఛాంపియన్స్ ట్రోఫీకి సిద్ధమవుతుండగా, ఇంజమామ్ ఈ సంఘటనపై తన ఆవేదన వ్యక్తం చేశారు. "2009 ఘటనలు ఇప్పటికీ ఒక చెడ్డ కలలా అనిపిస్తున్నాయి. మాకు 10 సంవత్సరాలు శిక్ష విధించబడింది. మా క్రికెట్ వెనక్కి తగ్గింది" అని ఆయన అన్నారు."స్టార్స్ మైదానంలో ప్రత్యక్షంగా ఆడుతున్న దృశ్యాలను అభిమానులు చూడడం చాలా గొప్ప విషయం. కానీ 2009 ఘటన తర్వాత, పాకిస్తాన్ క్రికెట్ పూర్తిగా మూగబోయింది. ముఖ్యంగా పాకిస్తాన్-భారత్ మ్యాచ్‌లు అయితే ప్రపంచవ్యాప్తంగా క్రికెట్ అభిమానులకు ఉత్సాహాన్నిస్తాయి" అని ఇంజమామ్ తెలిపారు. దాదాపు 10 సంవత్సరాల పాటు పాకిస్తాన్‌లో అంతర్జాతీయ క్రికెట్ లేదు. కానీ, 2019 తర్వాత పాకిస్తాన్ దశల వారీగా అంతర్జాతీయ జట్లను ఆతిథ్యం ఇవ్వడం ప్రారంభించింది. శ్రీలంక, వెస్టిండీస్, దక్షిణాఫ్రికా, ఇంగ్లాండ్, న్యూజిలాండ్ జట్లు మళ్లీ పాకిస్తాన్‌లో ఆడటానికి వచ్చాయి. ఇప్పుడు, 2025 ఛాంపియన్స్ ట్రోఫీ ద్వారా పాకిస్తాన్ అంతర్జాతీయ క్రికెట్ వేదికగా తన స్థానాన్ని మరింత బలపరచుకోవాలనుకుంటోంది. ఐసిసి మెగా టోర్నమెంట్ నిర్వహించడం ద్వారా, పాకిస్తాన్ భద్రతా ప్రమాణాలను మరింత మెరుగుపరిచిందనే సంకేతాన్ని ప్రపంచానికి ఇచ్చే అవకాశం ఉంది. ఈ ఛాంపియన్స్ ట్రోఫీ కేవలం పాకిస్తాన్‌కే కాకుండా, అంతర్జాతీయ క్రికెట్ ప్రపంచానికి కూడా కీలకమైనది. గతంలో 1996 వన్డే వరల్డ్ కప్‌కు భారత్, శ్రీలంక, పాకిస్తాన్ కలిసి ఆతిథ్యం ఇచ్చాయి. ఆ తర్వాత 2009 ఉగ్రదాడి తర్వాత పాకిస్తాన్ తన హోమ్ గ్రౌండ్స్‌లో క్రికెట్ కోల్పోయింది.